Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO

# ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, MONDAY, 13-7-42 ★ No. 102

# వరోనెజ్ కై భీషణ సంగ్రామము

## కొన్నిస్థలాలలో స్థితిగతులు విషమముగా నున్నవి

### కాంటెమిరోవకా, లిసిశ్చాంకులను రష్యావారు ఖాళీచేసిరి

### రష్యాసేనల తీవ్రప్రతిఘటనము

మాస్కో, జూలై 12:—

వరోనెజ్‌నగర రక్షణ శ్రేణులను సోవియటు సైనికులు మొండిపట్టుదలతో రక్షించుచున్నారు. కాని కొన్ని స్థలములలో స్థితిగతులు చాల ఉపద్రవకరముగానున్నవి అని రెడ్‌స్టారువత్రికకు యుద్ధరంగమునుండి వార్త వచ్చినది.

మాస్కో, జూలై 12:—

ఆదివారమునాడు మధ్యాహ్నసమయమున సోవియటు అధికారు లీక్రింది ప్రకటన గావించిరి:—

జూలై 11 తేదీన మనసైనికులు,వరోనెజ్ పట్టణద్వారములవద్ద, కాంటెమిరోవకా, లిశిశ్చాంకులపై పుగా శత్రువులో యుద్ధముగావించిరి. ఇతరప్రాంతములయందు యెక్కువ మార్పులు లేవు. నష్టమునకు లెక్కలేయక జర్మనులు క్రొత్తసైనికులను యుద్ధములోనికి తెచ్చుచున్నారు.

#### కాంటెమిరోవకా, లిశిశ్చాంకుఖాళీ

కాంటెమిరోవకా, లిశిశ్చాంకులను సోవియటు సైనికులు ఖాళీ చేసిరి. బొగూచార్‌వద్ద పోరాటము సాగుచున్నది.

జూలై 11 తేదీతో నంతమను వారమునందు మనవారు 588 శత్రువిమానములను నాశముచేసిరి. ఈ వారములో మనవస్త్రములు 22న విమానములు మాత్రమే. అని నేటిరాత్రి సోవియటు అధికారులు ప్రకటించిరి.

#### రష్యాసేనల తీవ్రప్రతిఘటన

మాస్కో, జూలై 12:—

వరోనెజ్ రంగమునుండి ఆదివారము సాయంత్రము వచ్చిన ఒక వార్తలో ఈక్రింది విధముగా కలదు.—

వరోనెజ్ ద్వారప్రదేశములవద్ద పోరాటముయొక్క తీవ్రత హెచ్చుచున్నది. సోవియటు సైనికులు అమానుషమగు ధైర్యసాహసములతో జర్మనుల దాడులను మరలించుచున్నారు. కొన్ని ప్రదేశములలో వారు తిరుగుదాడులు గావించుచున్నారు. వరోనెజ్ ప్రాంతమున యెక్కువమంది సైనికులను జర్మనులు క్రొత్తసైన్యములతో జర్మనులు ముందుకు వచ్చిరి. నగరరక్షణ శ్రేణులింకను మనసైనికులచేతులలోనే యున్నవి. కాని జర్మనులు మనరక్షణశ్రేణులలోనికి చొచ్చుకొనివచ్చిన కొన్నిప్రదేశములందుమాత్రము స్థితిగతులు క్లిష్టముగానున్నవి. వరోనెజ్ దక్షిణమునను, ముఖ్యముగా కాంటెమిరోవకా ప్రాంతమునను గొప్ప యుద్ధములు జరుగుచున్నవి. ఇచ్చట జర్మనులు క్రొత్తసైన్యములను యుద్ధములోనికి తెచ్చుచున్నారు.

#### వరోనెజ్‌వద్ద గొప్ప జర్మను విమానదళము

వరోనెజ్‌వద్ద జర్మనులు కొన్నిపందల విమానములను కేంద్రీకరించియున్నారు. ఘోరమగు వాయుయుద్ధములలో జర్మనులకు విశేషనష్టములు కలుగుచున్నవి.

#### డాన్‌నది రక్తవాహినియైనది.

మాస్కో, జూలై 12:—

గూటరు ప్రత్యేకవిలేఖరి యిట్లువ్రాయుచున్నాడు:—

వరోనెజ్‌వద్దను, డాన్‌నదిపశ్చిమతీరమంతటియందును స్థితిగతులు చాల విషమముగానున్నవి. జర్మనుల నష్టములు బిసపోయి మిన్నవి. డాన్‌నది రక్తవాహిని యైనది. జర్మనులు టాంకులలో మూడువంతు పోడిపోయినవి. ఇనుము జర్మనులు లిడకను పచ్చియుమునుండి అభిరక్షణభాగ్యసంలను సైనికులకు తెచ్చుచున్నారు. పరిస్థితులు గావించుటకు ఈరంగములో జర్మనులు తమ సైన్యములను పునర్నిర్మించుకొనుచున్నట్లు పరిశీలనవలన తెలియుచున్నది.

ఉత్తరమున కాలినిన్ రంగములో 9 రోజులనుండి జరుగుచుండిన యుద్ధము యొక్క తీవ్రత తగ్గు సూచనలేమియు లేవు. ముఖ్యమగు ఒక రోడ్డుపై పోరాటము మింకను సాగుచున్నది. 4, 5 రోజులలో రెండు రంగములందు మాత్రమే జర్మనులకు 100 టాంకులు, అనేకవేల సైనికులు నష్టమైరి.

#### ముఖ్య జవావాసమును జర్మనులు ఖాళీచేసిరి

వరోనెజ్ రంగములో నొక ముఖ్యజనావాసమునుండి జర్మనులు వెళ్లిపోవారంభించిరని ప్రవదాపత్రిక విలేఖరి తెలుపుచున్నాడు. జర్మనుల నీజనావాసమునుండి వెడలగొట్టు టత్యవసరమయ్యెను. సోవియటు దళములు నిరంతరంగా తిరుగుదాడులు గావించుచున్నవి. తాము పట్టుకొన్నప్రదేశములలో జర్మనులు సురక్షితముగా లేరు.

#### జర్మనుల నష్టములు

మాస్కో, జూలై 13:—

అర్ధరాత్రిసమయమున గావించిన ప్రకటనకు అనుబంధముగా సోవియటు అధికారు లీక్రింది ప్రకటన గావించుచున్నారు:—

జూలై 11 తేదీన యుద్ధరంగమునందలి వివిధప్రదేశములలో మన విమానదళము 42 శత్రువిమానములను, సైనికులతోను మందుగుండు సామగ్రితోను వెళ్లుచుండిన 290 లారీలను, 3 ఫిరంగులను నాశముచేసెను లేదా చెడగొట్టెను.

వరోనెజ్ ద్వార ప్రదేశములవద్ద ఘోర పోరాటము జరుగుచున్నది. పేరుతెలియని ఒక గ్రామమువద్ద జరిగిన పోరాటములో 9 జర్మనుటాంకు డివిజను ప్రధానకార్యాలయము నాశము గావింపబడెను. చాల ముఖ్యమైనట్టియు, రమ్యమైనట్టి పత్రము లనేకములు రష్యావారి హస్తగతమయ్యెను. కాంటెమిరోవకా ప్రాంతమున ఘోర పోరాటము జరిగినతరువాత మనసేనలు క్రొత్తస్థానములకు వెళ్లిపోయెను. ఈ ప్రాంతమున శత్రువుకు విశేషనష్టము కలిగెను. ఇదివరకు కంటె ఘోరముగా మరల పోరాటము ప్రారంభమైనది.

#### వరోనెజ్‌కై అతి జోరుగా పోరాటము జరుగుచున్నది

మాస్కో, జూలై 12:—

వరోనెజ్‌పై పోరాట మతిజోరుగా జరుగుచున్నది. గత 24 గంటలలో డాన్ నది పూర్వతీరమున జరుగుచున్న పోరాటము యొక్క తీవ్రత హెచ్చినది. నది దాటగలిగిన జర్మనుటాంకులను, మోటారు సైనికులను రష్యావారు నిశ్చలభావముతో నదుర్కొని పోరాడుచున్నారు. డాన్ నది పూర్వతీరమునకును, వరోనెజ్ నగరమునకును, మధ్యనున్న ప్రతి అడుగునకును రష్యావారు పర్వశక్తులతో పోరాడుచున్నారు. గ్రామములు నిరంతరముగా చేతులు మారుచున్నవి. సోవియటు సైనికులు నిరంతరముగా తిరుగుదాడులు చేయుచుండుటచేత జర్మనులు కందకములు త్రవ్వుకొనవలసియున్నది. సోవియటు సైనికుల బుద్ధిపెరుగుట వల్ల నిన్నటివారమునాడు జర్మను సైనికులు వరోనెజ్ ద్వార ప్రదేశములవద్ద కొంచెము పశ్చిమముగా వెనుకకు పోవలసి యున్నది యనుటపై సర్వమును ఆధారపడియున్నది."

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతము

"అలామీన్ ప్రాంతఉత్తరభాగమున ఖైదీలుగా పట్టుబడిన రెండువేలమందియు ఇటాలియనులే.

మధ్యభాగములో బ్రిటిషుపక్షసేన యుద్ధము ప్రారంభించుటకు తగినసమయముకొరకు వేచియున్నది.

#### బ్రిటిషువారి ఎత్తుగడ

దక్షిణభాగమున క్రోసికొనిరాజూచుచున్న శత్రుసేనయొక్కఘాటి మొదటికన్న తగ్గిపోయినది. శత్రుసేనను అడ్డుటకు బ్రిటిషువారును ప్రయత్నము చేయుటలేదు. పైగా శత్రువుకు అష్టము లేకుండ తమ సేనను మధ్యభాగమునకు తొలగింపజూచుచున్నారు. శత్రువును నిరాటంకముగా లోపలికిరానిచ్చి తర్వాత తగిన శాస్తిచేయుటే వారి ఉద్దేశ్యమై యుండవచ్చును.

#### మస్సులోనిరాక?

ఇటలీ నియంతయగు ముస్సులోని ఇచ్చటి యుద్ధరంగమునకు వచ్చినట్లు బయలుదేరిన వార్తలు నిజమేయైయుండునని చాలామంది అనుకొనుచున్నారు. ఇటాలియను సేవలను అలెగ్జాండ్రియాలోనికి నడిపించుదినము కొనుకు ముస్సులోని ముఖచిహ్నము యుద్ధరంగమునకు వచ్చియుండుటలో ఆశ్చర్యపడుచున్నారు. అట్టి అనాకాశ మిస్సుడాసన్నమగుచున్నదను వార్తతో ఇప్పుడు యుద్ధరంగమునకు వచ్చియుండుటలో ఆశ్చర్యపడుటయులేదు.

#### విమాన పోరాటములు

బ్రిటిషు విమానదళాధికారుల ప్రకటన:—

"యుద్ధరంగములో అగ్రభాగమున నున్న బ్రిటిషు సేనలపై జర్మను విమానము

(4-వ పేజీ చూడుడు)

## ఈజిప్టు యుద్ధస్థితి ఇంకను మారలేదు

### దక్షిణమున జర్మను పురోగమను అడ్డుపెట్టకుండుటకు బ్రిటిషు సంకల్పము

### ఉత్తరమున 2 వేలమంది ఇటాలియనులు ఖైదీలుగా చిక్కిరి

#### యుద్ధరంగమునకు ముస్సులోని రాక?

కైయిరో, జూలై 12:—

అలామీన్‌ప్రాంత ఉత్తరభాగమునుండి తాము నిన్న పశ్చిమముగా ముందుకునడిచి జయించిన బెలిషియా ప్రదేశములో బ్రిటిషువారు స్థిరపడిరి.

దక్షిణభాగమున జర్మను పురోగమన ప్రయత్నమును ఆటంకపరచుటకు బ్రిటిషువారు పూనుకొనుట లేదనియు ఇచ్చట శత్రువును లోపలికి రానిచ్చి పరిభవించుటయే బ్రిటిషు తంత్రమై యున్నదనియు రాయిటరు విలేఖరి వ్రాయుచున్నాడు.

#### బ్రిటిషు ప్రకటన

కైయిరో, జూలై 12:—

బ్రిటిషుప్రకటనలో యిట్లు కలదు:—

"అలమీన్‌ప్రాంత ఉత్తరభాగము నుండి బయలుదేరి పశ్చిమముగా కోస్తామీదుగా టెలెలీషియాపంకకు పురోగమనము సాగించుచున్న బ్రిటిషు ఆస్ట్రేలియను సేనలు 5 మైళ్ల ప్రదేశమును ఆక్రమించి అచ్చట స్థిరపడినవి. అచ్చట 2 వేల నుండి శత్రుసైనికులు ఖైదీలుగా పట్టుపడిరి. అనేక శత్రుసైనికశకటములు ఫిరంగులు బ్రిటిషుపక్షమువారి వశమైనవి. 18 శత్రుటాంకులు నాశనమయ్యెను.

అలమీన్‌ప్రాంత మధ్యభాగములో మా ఫిరంగిసైనికదళములను కాల్బలదళములను శత్రుటాంకులతో పోరాటము జరిపెను.

అలమీన్‌ప్రాంత దక్షిణభాగంలో శత్రువుదాడులు సాగించుచు ముందుకు పోవుటకు యత్నము ప్రారంభించెను. ఆధాటియిప్పుడు తగ్గిపోయినది."

#### ఎక్కువ సంతోషమునకు కారణము లేదు

లండను, జూలై 12:—

అన్నాలిష్టు వ్యాఖ్యానము:—

"ఉత్తరభాగములో టెలెలీషియా వద్ద 2 వేల మందిని ఖైదీలుగా బ్రిటిషువారు పట్టుకొనగలిగినను, ఈ యుద్ధములో బ్రిటిషువారి ఆధిక్యత ఇంకను సుప్రతిష్ఠమైనదని చెప్పుటకు వీలులేదు. ఉత్తరభాగమున బ్రిటిషువారు ముందుకుపోవుచుండెనా, జర్మనులు కేవలము స్వరక్షణ ప్రయత్నము మీదనుండక దక్షిణభాగమున ముందుకు పోవుటనుబట్టి ఫలము తలపవలసి వచ్చుచున్నది.

ఉభయ పక్షములలో ఏ పక్షమునకు ఎక్కువ సైనిక సహాయము వచ్చియున్నదో, ఏ పక్షము ఎక్కువ త్వరితముగా పురోగమనప్రయాణము సాగింప సమర్థమై

(4-వ పేజీ చూడుడు)

బ్రిటను తగరపుగనులు



కారనువాల్ కౌంటిలో తగరపుగనులలోని ఒక దృశ్యము

## ఆక్రమితయూరోపులో బ్యాంకులు

### జర్మనులు స్వాధీనపరచుకొనుచున్నారు

మాస్కో, జూలై 12:—

ఆక్రమిత యూరోపులోగల బ్యాంకులను చాలావరకు జర్మనీయొక్క బ్యాంకులలో కొప్పదగు డ్రెడ్స్నరుబ్యాంకి తన ఆధీనమున దెచ్చుకొనుచున్నదని సోవియటు వార్తాసంఘానికి జేసెల్ నుండి అందినవార్త దెలుపుచున్నది. ఆస్ట్రియా, పోలెండు, జెకోస్లావకియాలలోని బ్యాంకులు యిటీవల స్వాధీనపరచుకోబడెను. నాజీ నాయకులతో సన్నిహితసంబంధంగల వ్యక్తులు యీ బ్యాంకులకు డైరెక్టరులుగా నుంటున్నారు. ఆ డైరెక్టర్లలో కొందరు గెస్టెపో వ్యక్తులు కూడా నున్నారు.

## డాంజిగుపై దాడి

### పగటివేళ దాడిజరుపబడుట

### జలాంతర్గామి నిర్మాణశాలలకు దెబ్బ

లండను, జూలై 12:—

నిన్న సాయంత్రం అనేకజట్లు లంకాస్టరు బాంబర్లు పగటివేళ జర్మనీ డాంజిగులోని ముఖ్యజలాంతర్గామి నిర్మాణశాలలపై దెబ్బ తీసినవి.

ఈ విషయమైన అధికారప్రకటన ఇట్లు తెలిపినది:—

నిన్న సాయంత్రం పగటివేళలో అనేక జట్ల లంకాస్టరుబాంబర్లు డాంజిగులోని ముఖ్యజలాంతర్గామి నిర్మాణశాలలపై దాడి జరిపినవి. మేఘాలక్రిందనుండే దాడి జరిపినవి. ఆ శాలలపైన తీవ్రంగా బాంబులు వేసినవి.

ఇంచుమించు అదేసమయమున ఇతర బాంబర్లు ఫ్లెన్సుబర్గులోని జలాంతర్గామి నిర్మాణశాలలను చాలా తక్కువయెత్తునుండి బాంబుచేసినవి. జారుడు మార్గములలో బాంబాంబులు పేలినట్లు తెలిసినది. ఈ పగటిచర్యకు వెళ్లిన బాంబర్లలో మూడు తిరిగి రాలేదు.

నిన్నరాత్రి మనబాంబర్లు శత్రుసముద్రములలో మందుగనులు నాటినవి. మనవిమానములు రెండు తిరిగిరాలేదు.

#### ఇవి రెండవ దాడి

నిన్న సాయంత్రం డాంజిగుపై జరిపినది రెండవదాడి. మొదటిసారి 10-11-1940రాత్రి బ్రిటిషుబాంబర్లు వాతావరణం అమితి అధ్వాన్నంగా ఉండి, విద్యుత్తుపానులు, మెరుపులు తీవ్రంగా రేగుచుండగా రైల్వేజంక్షనును బాంబుచేసినవి. అప్పుడు బ్రిటిషువిమానాలు 1500 మైళ్ల ప్రయాణంచేసినవి. 5 విమానములు నష్టమైనవి.

ఈ యుద్ధం ప్రారంభమైనతర్వాత పగటిదాడులలో ఇంతఎక్కువ దూరప్రయాణమును బ్రిటిషువిమానాలు చేసియుండలేవు. ఇంగ్లాండుకోస్తానుండి డాంజిగుకు 800 మైళ్ల దూరమున్నది. ఏప్రిలు 27 న ఆస్సుబర్గులోని డీసలు ఇంజను కర్మాలయములపై పగటివేళ రెండు దాడి జరిపినప్పుడుకూడ లంకాస్టరు బాంబర్లే వినియోగించబడినవి.

ఫ్లెన్సుబర్గు డాంజిగుకు ఇంచుమించు సగందారిలో నున్నది. అదీ ప్రస్యాలోని ఫ్లెన్స్‌బర్గ్ రాష్ట్రంలోకీల్ కాలవకుఉత్తరంగా ఫ్లెన్సుబర్గు హ్యోర్డు మొగాళంలోనున్నది. అక్కడుమెలైను ఇంజనీరింగుస్కూళ్లు, నౌకానిర్మాణశాలలు, ఇనపకొలుములు వున్నవి. ఆరేవుపైన గతసంవత్సరం రష్యనులుకూడా దాడి జరిపిరి.

(2-వ పేజి చూడుడు)

## వార్తా చర్చలు

అన్ని వివరాలగురించి సభ్యులపరిశీలన

### సభ్యులలో అభిప్రాయభేదం తగ్గిపోవుట

నాగ్పూర్, జూలై 12:—

భారత కాంగ్రెసు కార్యసంఘసభ ఏడవ రోజు సమావేశం నేడు జరిగింది. సరిహద్దు రాష్ట్రములో అధికారులు కాంగ్రెసువారి పనులకు కలుగకేస్తూవున్న నిరోధములను గురించి సభలో ఖాన్ అబ్దులగఫ్ఫారుఖాను గాను తెలియజేశారు.

మహాత్ముని తీర్మానముపై విషయములో కొందరు తెలిపిన ఆక్షేపణలనుగురించి నేడు చర్చ జరిగింది.

#### ఎల్లుండి సాయంకాలముతో చర్చలు ముగియును

"ఎల్లుండి 14 వ తేదీ మంగళవారము నాడు సాయంకాలముతో కార్యసంఘ సభలో చర్చలు ముగించబడును." అని నేడు సాయంకాలము పూలా నా అబులకలాం ఆజదు గారు విలేఖరులతో చెప్పారు.

#### చిత్తుతీర్మానములో సవరణలు

రేపు మహాత్ముడు మౌనవ్రతమును పూనుతాడుగనక రేపు మధ్యాహ్నము సేవాగ్రామములో భారతకాంగ్రెసు కార్యసంఘసభ జరుగదు. నెహ్రూ, మౌలానాఆజదు, రాజేంద్రప్రసాదుగార్లు రేపుమధ్యాహ్నము సేవాగ్రామములోమహాత్ముని కుటీరమునకు వెళ్లియిదివరకు జరిగిన చర్చలను ఆధారముగైకొని చిత్తుతీర్మానములో కొన్నిసవరణలను చేస్తారని తెలిసింది.

#### భా. కాం. సంఘంవారి ఆమోదము

"బ్రిటిషువారి అధికారము ఇండియాలో వుండగూడదు" అని కాంగ్రెసువారిదివరకెన్నడు నిర్ణయించియుండలేదు. ఇదికేవలము క్రొత్తవిషయమే. గనక యీ తీర్మానమును భారతకాంగ్రెసు సంఘమువారు ఆమోదిస్తేగాని దీనిని అమలుజరుపుటకు వీల్లేదు అని చాలామంది సభ్యులు చెప్పుచున్నారు.

#### అభిప్రాయభేదాలు తగ్గుట

'ఉద్యమము నేరీతిగా ప్రారంభించవలెను? బ్రిటిషువారి అధికారము ఇండియాలోనుంచి యేరీతిగా తొలగవలెను?' అనే విషయములలో మాత్రమే అభిప్రాయభేదాలు కలిగాయి. ఇతరవిషయాలలో అభిప్రాయభేదాలు వెనుకటికంటే చాలా తగ్గినట్లు తెలిసింది.

#### అసఫాలీగారు

కార్యసంఘసభ్యులలో వక్తలైన అసఫాలీగారికి నిన్నరాత్రి జబ్బుచేసినందున నేడు వుదయమున వారు ఢిల్లీ వెళ్లారు.

#### స్థితిగతులు చాలా అస్పష్టముగ వున్నాయి

అసఫాలీగారు విలేఖరులతో నేడు వుదయమున యీలాగు చెప్పారు.

"ఇప్పుడు స్థితిగతులు చాలావిషమంగాను గందరగోళముగాను వున్నమాట నిజమే. నేనిప్పుడేమీ హెచ్చుగా చెప్పజాలను ముందు కలుగగల కష్టనష్టములను గురించి సాకల్యముగా చర్చించినపిమ్మటనే కార్యసంఘమువారు ముందు జరుగవలసినదనిని నిర్ణయిస్తారని నేను నిర్ధారణగా చెప్పగలను.

#### బొంబాయిలో జరుగుతుంది

భారత కాంగ్రెసు సంఘసభ వారితీర్మానము నామోదిస్తేగాని దీనినమలు జరుపగూడదని యిప్పుడు కార్యసంఘసభ్యులు స్థిరపరచారు. ఈసభను ఢిల్లీలో జరపమని బొంబాయిలో జరుపమని అని వారాలాలోచిస్తున్నారు. ఈ సభ బహుశా బొంబాయిలోనే జరుగుతుంది.

#### దీర్ఘచర్చకు కారణం

యుద్ధసమయములో కాంగ్రెసువారి కొత్త వుద్యమమును ప్రారంభించుటలో ప్రమాదములు మిక్కిలి హెచ్చుగా వున్నాయని కార్యసంఘసభ్యులందరు బాగుగా తెలుసుకొనివున్నారు. అందువల్లనే యీ 7 రోజులనుండి దీనివల్ల కలిగే ఫలితములనన్నిటిని గురించి సాకల్యముగా తర్జనభర్జనచేసి చర్చిస్తున్నారు. సభలో కాంగ్రెసువారందరున్నూ ప్రజలందరున్నూ యీ వుద్యమములో పాల్గొనవలెనా? కాంగ్రెసువారు ప్రజలు తమకు గల గొప్పశక్తులను సరిగా నుపయోగించి అసంఖ్యాకులగుచున్నారు. సభ్యుల ప్రశ్నల కన్నిటికి సూటిగా సమాధానజవాబులనుగా చెప్పవారి సంశయముల నన్నిటిని వెంటవెంటనే తొలగిస్తున్నాడు. కార్యసంఘసభలో సుదీర్ఘవక నిర్ణయము జరుగుతుంది. చాలా బాగాని ప్రకటిస్తారుగాని ఫలితం కాంగ్రెసుసంఘ సభవారు బాగాని స్థిరపరిస్తేగాని అది అమలులోకిరాదు. అని తెలిసింది.

ARPARPARPARPARPARPARPARPARPARPARPARPARPARP

డైమండ్ సైరెన్స్-సింగిల్ టైప్

* దృఢమైన నిర్మాణము
* నిర్దుష్టమైన పరికరములు
* 5 మైళ్ల వరకు వినిపించును

సరసమైన ధరలు



మాన్యుఫాక్చరర్లు:—
ఆంధ్ర యింజనీరింగ్ కంపెనీ,
మెకానికల్ అండ్ ఎలెక్ట్రికల్
యింజనీర్లు, బెజవాడ.

ఇందలి ఏ. ఆర్. పి. పరికరములు, ఆయిల్ ఎక్స్‌పెల్లరులు, బొగ్గుస్వ్యాప్ తినవేటర్లు, మిషన్ పనిముట్లు తయారుచేయబడును.

ARPARPARPARPARPARPARPARPARPARPARPARPARPARP

యునైటెడ్ ఇండియా లైఫ్ అస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్. మద్రాసు.

ప్రకటన

విశాఖపట్టణము, గోదావరి (తూర్పు, పశ్చిమ) గుంటూరు, కృష్ణా, నెల్లూరు జిల్లాలపని నిర్వహించుటకు కాకినాడ, రాజేంద్రస్ట్రీటులో ఒకబ్రాంచి నెలకొల్పితిమని తెలియజేయుటకు సంతసించుచున్నాము.

మా పాలిసీదారు లందరు, మా బ్యాంకులలో మాదిరిగానే సదరు బ్రాంచి ఆఫీసులోగూడ తమ ప్రీమియములను చెల్లించవచ్చును.

పైన తెలిపిన జిల్లాలలో మాతరఫున ప్రాతినిధ్యము వహించి పనిచేయుదలచి, పలుకుబడియున్నవారు కాకినాడ, బ్రాంచి మేనేజరుగారికి వ్రాసికొనవచ్చును.

**WANTED**

CANDIDATES for Station-Master and Signaller's Course Rs. 95, contains Scholarship, free lodging, charges and railway fare terms. Send 0-2-0 stamps. DIRECTOR, All-India Railway Routine Training Institute, Delhi.

## కావలెను

అనంతపురం మునిసిపాలిటి

ఇద్దరు బిల్లు కలెక్టర్లు కావలెను

19-2/2-25-1/2-30 స్కేలుమీద నెలకు జీతము రు. 19/- ఉద్యోగములు ఖాయమైనవి. కనీసము 3 వ ఫారమైనను ప్యాసు కావలెను. నగదు ధరావతు రు 200/-. దరఖాస్తులు 25-7-42 తేదీలోగా చేరవలెను.

మునిసిపల్ ఆఫీసు, అనంతపురం } కమీషనరు.

## ప్రకటన

పాలకొండ్రగ్రామ కా॥ పడాల రామస్వామినాయుడు ఎల్లరికి తెలియచేయునది ఏమనగా, నావత్తత కుమారుడు పడాల రామారావు నాయుడు దుర్వ్యసనములకు లోనై చెడుప్రవర్తనలకు అలవాటుపడి లోకులవల్ల ఋణములు తీసుకొనుచు పోనోట్లు, పత్రములు వ్రాసియిస్తూ యున్నట్లును వాని అవసరమునుబట్టి ప్రతిఫలము నుట్టని మొత్తములకుకూడా నోట్లు, పత్రములు వ్రాయుచున్నట్లును నాకు తెలియుచున్నది. నాకు పితార్జితమైన ఆస్తి ఏమియు లేదు. నాకున్న ఆస్తియంతయు స్వార్జితమేను గనుక నాకుమారుడైన, రామారావు నాయుడు చేయుచున్న ఋణములకు నేను కాని నాఆస్తిగాని బాధ్యులము కామనిన్నీ అట్టివానికి ఎవరు ఋణమిచ్చినవారు నష్టపోయెదరని యిందుమూలముగా ఎల్లరికి తెలుపుచున్నాను. యిట్లు,

పడాల రామస్వామినాయుడు,
పాలకొండ, 9-7-42.

## నోటీసు

రాజమండ్రి సబార్డినేటుజడ్జికోర్టులో
O. S. 100/31 E. A. 648/41.

**Petitioners:** శ్రీ చిట్టూరి సత్తిరాజుగారు చనిపోయినందున వారసులు యింద్రయ్యగారు వగైరా.

and

1. తల్లాప్రగడ వీరవెంకటదీక్షితులు 2. యీ లక్ష్మీనృసింహం 3. యీ భద్దిరాజు 4. యీ రామమూర్తి 5. యీ సత్యనారాయణమూర్తి 4, 5 మైనర్లయినందున గార్డియను తల్లి శాంతమ్మ appointed by the Dt. Munsiff's Court Kovvur సా॥ రావిపాడు Kovvur D. M, C.

ఈ నెంబరులో చనిపోయినవారి శ్రీ చిట్టూరి సత్తిరాజుగారు చనిపోయినందున సదరు పిటీషనర్లను వారసులుగా చేర్పించవలసినదిగా కోరుతూ మోషన్ దాఖలు చేసియున్నారు. సదరు నోటీసులు మీకు ఎన్నిసార్లు జారీ చేయించినను అవుల జరుగుటలేదు. కాబట్టి సదరు పిటీషను ది 17-7-42 తేదీకి వాయిదా వేయబడినది. సదరు తేదీకి హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.

K. V. NARAYANA,
Counsel for Petitioner.

## పెండ్లి రోజులు

పెండిండ్ల కాలము అయిపోవచ్చుచున్నదని తెలిసికొంటిరా?

అయితే, త్వరపడుడు. మీకు కావలసిన వస్త్రములు మద్రాసురాష్ట్ర చేనేతబట్టల సహకార సంఘము (1/159, హాంటుగోడ్డు, మద్రాసు) లో కొనండి.

అప్పుడు, చేనేత నూలువస్త్రములు, పట్టుగుడ్డలంత నాణ్యమైన మనియు, చాల చౌకధరలకు గోరకుననియు, మీరు తెలుసుకొనెదరు.

## మనస్తత్వము

వెల రు. 0-8-0. రచన: బి. వి. నరసింహస్వామి, ఎం. ఏ., ఎన్నోపత్రికలకు కొనిమాటలడిన పుస్తకము.

ఖరీదీలు ప్లాంబుబిళ్లలు రు 0-9-0 లు పంపిన వారికి—పుస్తకాలు పోస్టు మంచి దేనము. బహుమతులు వెంటనే వ్రాయుడు.

బుద్ధా వెంకటరావుగారు, ఎం. ఏ., విద్యాలయ స్కూల్, కూచిపుడి, మద్రాసు.

FREE BOOK
"Standard Health" gives you sensational information on sex and other topics of vital interest to you
GREENFIELDS LIMITED

## గంటలపంచాంగం

చిత్రభాను సం॥ ఆషాఢ శు॥ ప్రథమ 1942 సం॥ జూలై 14 మంగళవారం

సూర్యోదయ ఉ 6-8 ఘడియలు రాత్రి వర్జ్యం ప 1-33 మొ 3-17 కు.

శు॥ ద్వితీయ జూలై 15 బుధవారం

సూర్యోదయ రా 7-26 ఘడియ ఉ 6-57 వర్జ్యం రా 8-43 మొ 10-26 కు.

ఆంధ్రపత్రిక
1942-వ సం॥ జూలై 13 తేది
సోమవారము

## ఆంధ్రరాష్ట్రము-పాకిస్థాన్

ఆంధ్రులు ప్రత్యేకాంధ్రరాష్ట్రము కావలె నని కోరుటకును, ముస్లిం లీగు పాకిస్థాన్ యేర్పడవలె నని కోరుటకును హస్తిమశకాంతరమున్న దని విజ్ఞులు తెలుసుకొనలేకపోలేరు. అయినప్పటికిని శ్రీ రాజగోపాలాచారిగారు వార్ధాలో సీ మధ్య మా విలేఖరితో మాట్లాడుచు "మహమ్మదీయులు పాకిస్థాన్ తో సంతృప్తిపడెద" రనియు, "ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రము కోరుటలేదా" యనియు "ఇటువంటి విషయములు నిష్పక్షపాతబుద్ధితో ఆలోచింపవలె"ననియు చెప్పినటుల నివేదింపబడినది. ఇతః పూర్వము పాకిస్థాన్ నిర్మాణమునకును, ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణమునకును పరాభూతిని ప్రకటించుచున్న రాజగోపాలాచారిగారు యిపుడు పాకిస్థాన్ సిద్ధాంతమును అంగీకరించిన గాని భారతదేశమునకు మోక్షము గలుగదను ప్రబలవిశ్వాసముతో నున్నపుడైనను ఆంధ్రుల ప్రత్యేక వాంఛితమును మన్నింపగల్గినందులకు సంతోషమే. కాని యీ ఆంధ్రుల వాంఛితమునకును ముస్లింలీగు పాకిస్థాన్ వాదమునకును యేమాత్రమును సామ్యము లేదని గాంధిమహాత్ముడు యీవారం హరిజన్‌లో స్పష్టముజేసిరి. ఆంధ్రులు ప్రత్యేక రాష్ట్రోద్యమము భారత స్వాతంత్ర్యమునకును జాతీయతకును దోహదముగ నుండునటుల ప్రయత్నించుచుండిరి. భారతదేశమునందలి భాషాప్రయుక్తముగ పునర్విభజన జేయవలెనని కోరుచుండిరి. భారతదేశైక్యమును జాతీయతను విచ్ఛిత్తిజేయు బీజము లీ యుద్యమమునందు యేమాత్రమును లేవు. అట్టితరి దీనిని భారతదేశమున ప్రత్యేక ముస్లిం రాజ్యమును స్థాపింపగోరు పాకిస్థాన్ ఉద్యమముతో బోల్చుటతో రాజగోపాలాచారిగారు తమనూతనోద్యమమునకు బలము చేకూరునని తలంచిరేమో గాని అట్టిదేమియును జరుగజాలదు.

ఇప్పటికైనను శ్రీ రాజగోపాలాచారిగారన కాంగ్రెసుసభ్యత్వమును గూడ వదలుకొని హిందూముస్లిం సఖ్యమునకు మూలకందమగు పాకిస్థాన్ సిద్ధాంతము నంగీకరింపవలెనను ప్రచారము జేయు సంకల్పమును విడనాడుదు రని తోచుచుండు. గాంధిమహాత్ముడు యీవారం హరిజన్‌లోనే పాకిస్థాన్ ఉద్యమమును గురించి వ్రాయుచు దాని క్షేమమునుసరించువారల సందేహములను దొలగింపప్రయత్నించిరి. శ్రీ రాజగోపాలాచారిగారి గాఢవిశ్వాసము ఇంతమాత్రమును మారునని తలంపజాలము. ఆయనయు తత్ప్రతికూలురను ముఖ్యముగ కాంగ్రెసును తమ మార్గమునకు మార్చుకొను ప్రయత్నములో నున్నటుల జెప్పుటచేత అర్థంచేయవచ్చును. కాని తుదకు వారి పని రెంటికిని జెడిన రేవడిచందము గాగలదు. శ్రీ జగత్ నారాయణ లాలుగారు ప్రకటించినటుల రాజగోపాలాచారిగారు తప్పు మార్గము ననుసరించుచున్నారు. ఆయన ఆ తప్పును దెలుసుకోలేనంతటి అవివేకి గాడు. అయినను పట్టుదల అడ్డమునచ్చుచున్నది. కాలమే దానిని పోగొట్టవచ్చును. పైపైన యేదో కార్యాచరణమార్గము ను సూచించుచున్నటుల గాన్పించు సి.ఆర్. గారి పంథాను ఆంధ్రులు జాతీయవాదులెవరును అనుసరింపరనియే మా విశ్వాసము.

## రాయలసీమలో కలరా

రాయలసీమ మండలములందలి గ్రామములలోను పట్టణములలోను కలరావ్యాధి వ్యాపించుచున్నటుల వార్తలు వచ్చుచున్నవి. కొన్నిచోట్ల మరణము లెక్కువగ సంభవించుచున్నటుల దెలియుచున్నది. ఆరోగ్యశాఖాధికారులును జిల్లాఅధికారులును వ్యాధి వ్యాపింపకుండ ప్రయత్నముల జేయుచుండిరి. ఈ ప్రయత్నములందు ప్రజలు ముఖ్యముగ దోడ్పడుట అవసరము. ఈ వ్యాధి రాకుండ టీకాలు వేయుచున్నపుడు అందరును జాగ్రత్త దీసుకొనియు, ఆహారవిహారములందు ఆరోగ్యపద్ధతు లవలంబించియు సంచరించుట అవసరము. ఆరోగ్యశాఖవారు యీ విషయముల ప్రచారముజేయుటయు ముఖ్యము. హోటళ్లు, సినిమాలు, స్కూళ్లు గూడ కొన్నిచోట్ల మూసివేయవలసిన పరిస్థితి వ్యాధితీవ్రతను సూచించుచున్నది. ఈ ప్రాంతములందు ఆరోగ్యశాఖోద్యోగులనెక్కువమందిని నియోగించియు, ప్రత్యేకచికిత్సాలయముల నేర్పరచియు, టీకాల నందరును వేయించుకొనునటుల జేసియు, యీ వ్యాధి ప్రబలకుండ అధికారులు యిదివరలో కన్న యెక్కువ శ్రద్ధవహింతు రనియే మా నమ్మకము. ప్రతిమండలాధికారియు ఈ రోగముయొక్క వ్యాప్తి యెటు లున్నదో తన్నివారణ కేయే ప్రయత్నములు జేసిరో ప్రతివారమును పత్రికలకు నివేదికల బంపుటయు నవసరము.

## వ్యాఖ్యలు-విమర్శలు

—(*)—

సైనికుల నియోగించి శత్రుబారిపడకుండా దేశాన్ని సంరక్షించడం ఎంత అవసరమో యుద్ధసమయాల్లో ప్రజల ఆహారపదార్థాలకు, నిత్యజీవితానికి అవసరమయ్యే ఇతర వస్తుసామగ్రి కంతటికీ కొరతలేకుండా చూడటంకూడా అంత అవసరమే. మొదటి దాని మీదనే ప్రభుత్వంవారు తమదృష్టిని కేంద్రీకరించి రెండవవిషయాన్ని పుపేక్షించి నట్టయితే దేశం అల్లకల్లోలమై, ప్రజలలో అశాంతిహెచ్చి, సక్రమయుద్ధనిర్వహణకు కూడా ఈ పరిస్థితి అడ్డులగులుతుంది.

* * * *

దేశంలో యుద్ధం జరిగేటప్పుడు ప్రజల సుఖాధారాలకు కొన్నింటికి కొంత యిబ్బందికలగటం సహజమే. కాని, తీవ్రతరమైనవగకు ప్రజల నిత్యజీవితానికి భంగం లేకుండా చూడటం ప్రభుత్వంవారి ప్రథమ కర్తవ్యం. ఇందుకు ప్రభుత్వంవారు తమ పురోగ్యులపైనే ఆధారపడి ప్రయోజనంలేదు. ప్రజల సహకారంలేనిచో ఈపని వీలుపడదనే నా కొనసాగదు.

* * * *

అందుచేత, వివేకం చురచురపుట్టగల ప్రభుత్వం చేయవలసినదేమంటే ప్రజలసుఖాధారాలకు, జీవితావసరాలకు సంబంధించిన నిర్వహణం యావత్తూ ప్రజలపరం చేయాలి. కనీసం, అధికారి తరులను ప్రజాప్రతినిధులయొక్క సంపూర్ణ సహకారాన్నయినా పొందాలి. బొంబాయి ప్రభుత్వంవారు బొంబాయి నగరానికి సంబంధించిన యావత్తు సివిల్ డిఫెన్సు ఏర్పాటులలోనూ ప్రజాప్రతినిధుల సహకారాన్ని పొందుతున్నారు.

* * * *

మదరాసులో కూడా సివిల్ డిఫెన్సు ఏర్పాటులను మేయరుకమిటీకిగాని, ఇతరమైన అధికారేతర ప్రజాసంఘాలకు గాని అప్పచెప్పవలసిందిగా పౌరప్రతినిధులు కొన్ని నెలలబట్టి కోరుతున్నప్పటికీ ప్రభుత్వంవారి విషయమై శ్రద్ధవహించినట్టు తోచదు. చెన్నపట్టణంలో ఈ మధ్యను కర్ఫ్యూలకూ, కిరసిన్ ఆయిలుకూ, పాలకూ, పంచదారకూ మొదలైనవస్తువులకు కరువేర్పడింది. ముందు ముందు బియ్యానికికూడా కరువేర్పడవచ్చునని ప్రజలు తహతహలాడిపోతున్నారు.

* * * *

ఈ పరిస్థితికి కారణాలేవిటో మొన్న రిప్పన్ భవనంలో మేయరు కమిటీ యాజమాన్యాన జరిగినసభలో పౌరముఖ్యులనేకులు వివరంగా తెలియజెప్పారు. సరుకులు సక్రమంగా రాకపోవటానికి చాలినన్ని రైలు వాగనులను రైల్వేవారు సప్లయి చేయకపోవటం కూడా ఒక ముఖ్య కారణం. దినుసుతివినసరుకును ప్రజలకందరికీ అందుబాటులోవుండేటట్టు చేయటానికి ప్రభుత్వంవారుచేసిన ఏర్పాటులు అసమగ్రమైనవి. మిలిటరీవారు హెచ్చువెలబిచ్చి వస్తువులన్నిటినీ కొంటూవుండటంచాత ప్రతివస్తువుకూ గిరాకీ పెరిగిపోయింది.

* * * *

పైకార్యకారణాలను కొంతవరకు సివిల్ డిఫెన్సుకమిషనరుగారైన మారిస్ గారుకూడా వొప్పుకున్నారు. కాని, ముందు ముందీస్థితి గడులు మరింతచెడకుండా నివారించటానికి వారేవిధమైన వుపాయాన్ని గాంచినూ నించినవారు కారు. ప్రభుత్వమువారు తామే స్వయంగా నిర్వహించడంచేత లోపాలు నివారించలేకుండా వున్నట్టు అనుభవంవల్ల కూడా స్పష్టమైనందున, సభవారు కోరినట్టు సివిల్ డిఫెన్సు ఏర్పాటులను ప్రజాయత్నంచేసి, ప్రజల సహకారాన్ని బడయటం చాలా అవసరమని వేరె చెప్పనవసరంలేదు. ఈ విషయంలో బొంబాయి ప్రభుత్వంవారి వరకే మార్గదర్శకులుగా వున్నారు. కాబట్టి మదరాసు ప్రభుత్వంవారు సంకోచించవలసిన పనిలేదు.

* * * *

చిన్నాసాహేబుగారిని రాజప్రతినిధి కార్యవర్గంలోకి లాసకోవందుకు యం. ఎన్. రాయిగారు ఆగ్రహాన్నీ, ఆశాభంగాన్నీ వెలిబుచ్చుతున్నారు. తమాషే మంటే, ప్రభుత్వంవారి చర్యకు ఆశాభంగం గలిబుచ్చారు; కాంగ్రెసువారిని తమ ఆగ్రహానికి గురిచేశారు. మంచికైనా చెడుగైనా కాంగ్రెసును నిందించటమే రాయిగారి మతంకాబోలు!

చిన్నాగారితోబాటు, బ్రాహ్మణేతర పక్షం, నిమ్నజాతులపక్షాలు, ఇండియన్ క్రిశ్చియన్ ఫెడరేషనూ, రాడికల్ డెమోక్రటిక్ పార్టీ వీరందరి యొక్క సహకారంతో భారతదేశంలో వుండే అధికసంఖ్యాకప్రజలతో ప్రభుత్వం ఏర్పడగలదని రాయిగారి ఆశయం. కాని, రాయిగారు పేర్కొన్న పైపక్షాలకు వేటికి గాని దేశంలో కాంగ్రెసుకున్న ప్రతిష్ఠా, పలుకుబడి, ప్రజాదరవు లేదని రాయిగారికంటె ఎక్కువగా ప్రభుత్వంవారికే తెలియవుండాలి. అందుచేతనే రాయిగారి అరపు అరణ్యరోదనంగా పరిణమించింది.

## అల్బేనియాలో కలతలు

### క్విస్లింగు వ్రధానిని హత్యచేయుప్రయత్నం

అంకారా, జూలై 12:—

మాసిడోనియాలో బల్గేరియనులకు ఇటాయనులకు విభేదాలు పెరిగిపోవుటచేత గత మాసాంతమున బల్గేరియా యుద్ధమంత్రి జనరలు మిహాప్‌గారు అక్కడికి వెళ్లవలసి నందుకు కారణంగా యిక్కడి తెలుస్తున్నది. జనరలు మిహాప్‌గారు సివిలు మిలిటరీ అధికారులతో సంభాషించిరి. అల్బేనియాలో ఇటాలియను సేనాని జెనరలు బొసెల్లీ గారిని కూడా కలుసుకొని మాట్లాడిరి. మాసిడోనియాలో బల్గేరియను అధికారుల అక్రమపరిపాలన అక్కడి బల్గేరియనులలో మిక్కిలి విరోధం కలిగించెను. అక్కడ యుండిన అల్బేనియనులు అల్బేనియాకు వెళ్లిపోయిరి. అల్బేనియాలో ఇటాలియనులు కొత్తజెండాను ప్రవేశపెట్టటానికి యత్నించగా అల్లరులు ప్రారంభమయ్యెను. ఆ జెండాను ఇటాలియనులు టిరానా, స్కుటారి, డ్యురాజో మున్నగు ప్రాంతాలలో బహిరంగముగా ప్రదర్శించ లేనంత విషమపరిస్థితి ఆ స్థలాలలోనుండెను. గత మాసాంతమున క్విస్లింగు ప్రధానిని ముస్టాఫాస్రయా గారిని చంపటానికి ఉద్దేశించి ప్రేల్చబడ్డ ఒక తోటా అతనికి తగలకుండా పోగా ఒక ఇటాలియను ఉద్యోగికి తగిలెను. దాని మూలమున అతడు మరణించెను.

ప్రభుత్వంవారు బొంబయి నగరానికి సంబంధించిన యావత్తు సివిల్ డిఫెన్సు ఏర్పాటులలోనూ ప్రజాప్రతినిధుల సహకారాన్ని పొందుతున్నారు.

* * * *

మదరాసులో కూడా సివిల్ డిఫెన్సు ఏర్పాటులను మేయరుకమిటీకిగాని, ఇతరమైన అధికారేతర ప్రజాసంఘాలకు గాని అప్పచెప్పవలసిందిగా పౌరప్రతినిధులు కొన్ని నెలలబట్టి కోరుతున్నప్పటికీ ప్రభుత్వంవారి విషయమై శ్రద్ధవహించినట్టు తోచదు. చెన్నపట్టణంలో ఈ మధ్యను కర్ఫ్యూలకూ, కిరసిన్ ఆయిలుకూ, పాలకూ, పంచదారకూ మొదలైనవస్తువులకు కరువేర్పడింది. ముందు ముందు బియ్యానికికూడా కరువేర్పడవచ్చునని ప్రజలు తహతహలాడిపోతున్నారు.

* * * *

ఈ పరిస్థితికి కారణాలేవిటో మొన్న రిప్పన్ భవనంలో మేయరు కమిటీ యాజమాన్యాన జరిగినసభలో పౌరముఖ్యులనేకులు వివరంగా తెలియజెప్పారు. సరుకులు సక్రమంగా రాకపోవటానికి చాలినన్ని రైలు వాగనులను రైల్వేవారు సప్లయి చేయకపోవటం కూడా ఒక ముఖ్య కారణం. దినుసుతివినసరుకును ప్రజలకందరికీ అందుబాటులోవుండేటట్టు చేయటానికి ప్రభుత్వంవారుచేసిన ఏర్పాటులు అసమగ్రమైనవి. మిలిటరీవారు హెచ్చువెలబిచ్చి వస్తువులన్నిటినీ కొంటూవుండటంచాత ప్రతివస్తువుకూ గిరాకీ పెరిగిపోయింది.

* * * *

పైకార్యకారణాలను కొంతవరకు సివిల్ డిఫెన్సుకమిషనరుగారైన మారిస్ గారుకూడా వొప్పుకున్నారు. కాని, ముందు ముందీస్థితి గడులు మరింతచెడకుండా నివారించటానికి వారేవిధమైన వుపాయాన్ని గాంచినూ నించినవారు కారు. ప్రభుత్వమువారు తామే స్వయంగా నిర్వహించడంచేత లోపాలు నివారించలేకుండా వున్నట్టు అనుభవంవల్ల కూడా స్పష్టమైనందున, సభవారు కోరినట్టు సివిల్ డిఫెన్సు ఏర్పాటులను ప్రజాయత్నంచేసి, ప్రజల సహకారాన్ని బడయటం చాలా అవసరమని వేరె చెప్పనవసరంలేదు. ఈ విషయంలో బొంబాయి ప్రభుత్వంవారి వరకే మార్గదర్శకులుగా వున్నారు. కాబట్టి మదరాసు ప్రభుత్వంవారు సంకోచించవలసిన పనిలేదు.

* * * *

చిన్నాసాహేబుగారిని రాజప్రతినిధి కార్యవర్గంలోకి లాసకోవందుకు యం. ఎన్. రాయిగారు ఆగ్రహాన్నీ, ఆశాభంగాన్నీ వెలిబుచ్చుతున్నారు. తమాషే మంటే, ప్రభుత్వంవారి చర్యకు ఆశాభంగం గలిబుచ్చారు; కాంగ్రెసువారిని తమ ఆగ్రహానికి గురిచేశారు. మంచికైనా చెడుగైనా కాంగ్రెసును నిందించటమే రాయిగారి మతంకాబోలు!

చిన్నాగారితోబాటు, బ్రాహ్మణేతర పక్షం, నిమ్నజాతులపక్షాలు, ఇండియన్ క్రిశ్చియన్ ఫెడరేషనూ, రాడికల్ డెమోక్రటిక్ పార్టీ వీరందరి యొక్క సహకారంతో భారతదేశంలో వుండే అధికసంఖ్యాకప్రజలతో ప్రభుత్వం ఏర్పడగలదని రాయిగారి ఆశయం. కాని, రాయిగారు పేర్కొన్న పైపక్షాలకు వేటికి గాని దేశంలో కాంగ్రెసుకున్న ప్రతిష్ఠా, పలుకుబడి, ప్రజాదరవు లేదని రాయిగారికంటె ఎక్కువగా ప్రభుత్వంవారికే తెలియవుండాలి. అందుచేతనే రాయిగారి అరపు అరణ్యరోదనంగా పరిణమించింది.

## హూపేలో జపానువారి పలాయనం

### చెకియాంగులో జింగ్టిను శత్రువశమైనది

ఘూటూ లంకను జపానువారు ఆక్రమించిరి

చుంకింగు, జూలై 12:—

చైనా అధికారప్రకటన ఆదివారం రాత్రి ఇట్లు తెలిపినది:—

"చెకియాంగురాష్ట్రంలో లిష్వీ(హూచో) నుండి ఆగ్నేయముగా విజృంభించిన జపాను సేనలు అక్కడికి ఆగ్నేయమున 30 మైళ్లలో నున్న జింగ్టీనును పట్టుకొన్నవి. చెకియాంగు కోస్తాలో ఒక ముఖ్యరేవు అయిన వంచోకు తోసుకొని వెళ్ళడానికి జపానుసేనలు ప్రయత్నంచేస్తున్నవి. శుక్రవారంనాడు 60 జపాను యుద్ధనావలు వంచోకు పైవృతిన 10 మైళ్ల దూరమునన్న జివాన్ మీద తీవ్రంగా శతఘ్నులను ప్రయోగిస్తూ, సేనలను దింపినవి. వాటిని చైనాసేనలు ఎదిరించినవి. అదేదినమున జపానీయులు ఘాటూలంకను పట్టుకొనిరి."

### జపాను విమానచర్యలు

నిన్న (శనివారం) ఘాకియాంగ్ రాష్ట్రంలో మిన్‌నదిమీద నున్న ముఖ్యరహదారి, జలమార్గ పట్టణమైన కీనూ (కినింఘుగ)ను తొమ్మిది జపానువిమానములు మరల బాంబు చేసినవి. కీనూకు వాయవ్యమున 25 మైళ్లమూరమునన్న కీన్యాంగును కీనూకు ఉత్తరమున 40 మైళ్లలో నున్న షూయికీను, శత్రువిమానములు పరిశీలనచేసి వెళ్లినవి.

### జపానువారి పలాయనము

హూపేరాష్ట్రపు ఆగ్నేయకొస నున్న జపానీయులపై చైనావారు ఒత్తిడి తెచ్చుచుకేయున్నారు. టాపియే పర్వతముల దక్షిణవంపునుండి చైనీయులు ఈనెలప్రారంభమున ఉగ్రమైన బదులుదాడి జరిపి, హువాంగ్మిని తిరిగి పట్టుకొనిరి. అది కియాంగ్కి ఈంగుకు వాయవ్యమున 25 మైళ్లలోనున్నది. దానినేగాక, కియాంకియాంగుకు వాయవ్యమున 40 మైళ్లలో నున్న క్వాంగ్ ట్సేని కూడ చైనీయులు తిరిగి పట్టుకొనిరి. ఓడిపోయిన జపానీయులు కియాంగ్సీ సరిహద్దుల నైపునకు పోయాంగు సరస్సు ఉత్తరకొసకు పారిపోవుచున్నారు.

### చైనా యుద్ధపరిస్థితి

ఇవాళ చైనాయుద్ధపరిస్థితి ఇది:—

కియాంగ్సీ రంగము:— లించ్వాను వైపునకు పారిపోవుచున్న శత్రువును చైనాసేనలు వెంటవెంట తరుముచూ, శుక్రవారం ఉదయం నాలుగు ఆయువుపట్టుస్థలములను తిరిగి పట్టుకొన్నవి. లించ్వాను జపాను వారి అధీనమున నున్న ఒక ముఖ్య పట్టణము. అది నాంచాంగుకు ఆగ్నేయమున 50 మైళ్లదూరమున నున్నది. దానిపైన గురువారంనాడు మిత్రమండలి బాంబర్లు దాడిజరిపి, ఆపట్టణంలోని జపాను ప్రధాన కార్యాలయమును ముఖ్య గురిగా ఉంచుకొని దెబ్బతీసినవి.

హూపేరంగము:— గత వారం హూపే రాష్ట్రములోని డార్జీపర్వతముల దక్షిణవంపు పొడుగున వ్యవహరించుచున్న చైనీయ సేనలు ఆ రాష్ట్ర ఆగ్నేయపరిహద్దునున్న క్వాంగ్మి, క్వాంగ్సీ అను శత్రుదుర్గములపై భీకరమైన బదులు దాడులు జరిపి, వాటిని జయప్రదంగా తిరిగి పట్టుకొన్నవి. పైరెండుపట్టణములు వూచాంగుకు వాయవ్యమున 40-50 మైళ్లమధ్య నున్నవి. ఓడిపోయిన జపానీయ సైన్యదళములు దక్షిణముగా కియాంగ్సీ హూపే సరిహద్దున నున్న జింకియాను వూచాంగుపైపునకు పారిపోవుచున్నవని అంటున్నారు.

ఘాకియాంగ్ రంగము:— నిన్న ఉదయం ఎనిమిదిగంటలైనతర్వాత తొమ్మిది జపాను విమానములు ఈ రాష్ట్రంలో ముఖ్యరహదారి, జలమార్గపట్టణమైన చెంఘోను నురల బాంబుచేసినవి. మరొక 8 శత్రువిమానాలజట్టు శనివారం ఉదయం చెంఘోను మీద పునః నున్న చెంగ్యాంను, స్వేడీనూద పరిశీలనవిహారము జరిపినవి.

### కొత్త రస్తా

వాయవ్య చైనాలో స్వీయువాన్, నింఘుయా రాష్ట్రములను కలుపునట్టి 280 మైళ్ల మోటారురస్తా ఇప్పుడు ప్రారంభమయినది. బస్సులో మూడుదినాలలో ఆ ప్రయాణం చేయవీలనుకు.

సుర్రింపుకార్డులను జారీచేయుటకు గాను జూలై 21 తేదీన మంగళవారము అంతటను జనాభాలెక్క తీసుకొనబడును.

## నైరృతి పసిఫిక్ రంగము

లండను, జూలై 13:—

నైరృతి పసిఫిక్‌లో మిత్రమండలి ప్రధాన కార్యాలయం వారిట్లు ఇవాళ (సోమవారం) ప్రకటించిరి:—

"అన్ని సాంతములలోను మిత్రమండలి విమానములున్నూ, శత్రు విమానములున్నూ కేవలం పరిశీలనయాత్రలు మాత్రమే జరిపినవి."

## మిత్రమండలి నౌకానష్టము

### నిర్మాణమునకన్న నష్ట మెక్కువగానున్నది

బ్రిటిష్ పత్రికల ఆందోళన

లండను, జూలయి 12:—

మిత్రమండలి నౌకానష్టమును గూర్చి చర్చించుటకు బ్రిటిషుపార్లమెంటు రహస్య సమావేశం రెండుదినములు జరుపవలెనని నిశ్చయింపబడెను. ఈ విషయములో చాలా ఖరములను సర్ స్టాఫర్డ్ క్రిప్సుగారు వెల్లడించెదమని హామీనాము చేసిరి.

దీనినిబట్టి చూడగా నౌకానష్టము చాలా విషమముగానే యున్నదని తోచుచున్నది.

### టైమ్సు వ్యాఖ్య

ఈ విషయమై లండనుటైమ్సు పత్రిక యిట్లు వ్రాయుచున్నది.

గత అయిరోపా సంగ్రామకాలములో సంభవించిన నౌకానష్టమునకున్నూ ఈసంగ్రామంలో కలుగుచున్న నౌకానష్టమునకున్నూ చాలా వ్యత్యాసంకలదు. గత 1914 సం॥లో ప్రారంభమైన సంగ్రామములో మనకు అప్పుడు యీ యుద్ధారంభమునందుకంటె ఎక్కువ నావలుండెను. కాని యీ సంగ్రామంలో మనకు నౌకలగిరాకే వనుకటి యుద్ధంలోకంటె ఎక్కువగా నున్నది. గత సంగ్రామంలో ఇంగ్లాండుకు సమీపంలో వున్న దేశంనుంచి ఇంగ్లాండుకు చాలా సులభంగా సామగ్రులు సప్లయిఅవుతూ వుండేవి. కాని, ఆ ముడిసరకులను అప్పుడు సప్లయి చేసిన సన్నిహిత రాజ్యాలన్నియు ఇప్పుడు శత్రువశమైయున్నవి. ఇప్పుడు వారాలకొలది ప్రయాణంచేసి దూరప్రాంతాలనుండి మన సరకులను మన నావలు తీసికొని రావలసియున్నవి. అప్పుడు ఇటలీ, జపాను, ఫ్రాన్సులు మన పక్షమున చేరియుండెను. మధ్యధరా సముద్రంగుండా, పసిఫిక్కు సముద్రంగుండా మన నావలు భద్రంగా రాగల్గెను. కాని యిప్పుడీసముద్రప్రాంతము లన్నియు ప్రమాదకరములైనవి. గత సంగ్రామంలో జలాంతర్గాములవల్ల మాత్రమే మన నావలు ముంచబడెను. ఇప్పుడు శత్రువిమానాలవల్ల కూడా ముంచబడుచున్నవి. కనుక వనుకటి యుద్ధకాలంలోకంటె ఇప్పుడెక్కువ నావలుముంచబడుటలో ఆశ్చర్య మేమీ లేదు.

అమెరికా కోస్తా ప్రాంతముల్లో అమెరికనునావలు చాలా ముంచబడెను. ఈనష్టము అమెరికాను మాత్రమే బాధించదు. మిత్రరాజ్యాల కన్నింటికి వర్తించేనష్టము ఇది. కోస్తాప్రయాణములలో శత్రుజలాంతర్గాములు ఎదిరించుటకు వీలుగా అమెరికనునావలు ఆయత్నముచేయబడలేదు. కాని యిప్పుడిప్పుడు ఇందుకు తగిన ప్రతిక్రియలుకూడా చేయబడుచున్నవి. ఈవిషయంలో అమెరికనులకు బ్రిటిషువారు కూడా తోడ్పడుచున్నారు.

### 6 మాసాలలో 350 నావలనష్టము

మాంచెస్టరు గార్డియను పత్రిక యిట్లు వ్రాసెను:—

అట్లాంటిక్కు సముద్రంలోను కారిబియను సముద్రంలోను జనవరి 14 తేదినుండి నావలు ముంచబడుచుండెను. అప్పటినుంచి నిన్నటి వరకు 350 నావలు ముంచబడెను. ఇది చాలా దారుణమైన నష్టం. నావలు క్రొత్తగా నిర్మింపబడుచున్న రేటుకంటె హెచ్చుగా నాశనము చేయబడుచున్నవి. జల్లుశు జలాంతర్గాములు కూడా ముంచబడుచున్నవి. కాని, అవి ఎంత ముంచబడుచున్నవో అంతకంటె ఎక్కువగానే నిర్మింపబడుచున్నవని కూడా అనుమానింపబడుచున్నది.

అమెరికాలోని నౌకానిర్మాణం అపారంగా బ్రహ్మాండంగానే సాగుచున్నది. ఇంకను ముందుందు ఎక్కువగానే నిర్మింపబడును కాని, నావలనష్టమునుకూడా తగ్గించుటకు ప్రతిక్రియలు జరుగవలెను. ఆ నావలను నడిపించుటకు సమర్థులుగా శిక్షణపొందిన నావికులు కూడా నాలుగైదుమంది నష్టముగుచున్నారు. అట్టి నావికులను మాత్రము తిరిగి వెంటవెంటనే తయారుచేయుట చాలా అసాధ్యమైన విషయము. ఆ ముంచబడిన నావలలోని సరకుకూడా చాలా నష్టమగుచున్నది.

## నహస్‌పాపావై ఇటలీపత్రికల ఆగ్రహం

బాస్లే, జూలై 13:—

స్విజ్జర్లాండులోని బెర్నుగారు నా క్రిస్టను పత్రికకు యిట్లువ్రాసెను:—

ఈనష్టమునకు ఇటలీ చేత మిత్రభావమును ప్రకటించుచున్నవని ఇనేవల ఎల్లకిచేయబడెను. కాని, యిట్టి సుబృద్ధాన ప్రకటనను నహస్‌పాపాగారు పాల్గొంటి ప్రశంసించియుండలేదు. నహస్‌పాపా కేవల ప్రజాధికారిగా ఏజంటుగా ప్రవర్తించుచున్న క్రోహ్మాయియున్నాడు. అతడు యీ విషయంలోని వాస్తవాన్నికి నాయకుడుగా సరిగణింపబడుటకు అనర్హుడు అని ఆక్షేపించుచు ఇటలీ పత్రికలు వ్రాయుచున్నవి.

## డాంజిగుపై దాడి

(1-వ పేజి తరువాయి)

యుద్ధం ప్రారంభమైనప్పటికి నాంజిగులో నాలుగు పెద్దడాకు గూళ్లులు, అనేకఫోటింగు డాకులు, నౌకానిర్మాణ కర్మాగారములు వుండినవి. అటువుండి ముఖ్యంగా జాస్తు, కలప, సంబాదా, ధాన్యం, సిమెంటు, నష్టా, ఇనుము, ఉక్కు, ఎనుమతి అగుచుండేవి. శాంతికాలములో విమాన ప్రయాణములందు డాంజిగు ముఖ్యజంక్షనుగా వుండేది.

### ఎస్సెనుపై దాడినష్టమును జర్మనులు ఒప్పుకొనుట

బ్రిటిషువిమానదాడులనుండి తప్పించుకొనుటకు రైనులాండునుండి దానిదగ్గరి బెల్జియంభా




మరియు దినపత్రికలూ కొనుడు.

మహమ్మద్ యిబ్రహిం అండ్ కంపెనీ,

2/18 సి, నాంటుబోడు స్ట్రీట్ 26, 27 రత్నకా బజారు, మద్రాసు.



ఈస్ట్ - వైట్

ఈ క్రింద కనుబరచిన రోగాలను

అతి త్వరలో నిర్మూలించును

| | |
|---|---|
| తలనొప్పి | నిద్రవిహీనత |
| నాడీవ్యాధి | మనోవ్యాధి |
| నరములనొప్పులు | అజీర్తి |
| మలబద్ధత | వాతరోగము |




ఈస్ట్ - వైట్ రోగాలను తక్షణకాలములో రూపుమాపు ఒకటానిక్. దీని ఫలమునకై ఘంటలకొలదీ నిరీక్షించుట అనవసరము. కొన్ని నిమిషములలో మార్పునుపొందగలరు. నొప్పి తగ్గును; బలహీనతపోయి బలిష్ఠులగుదురు! మనోవ్యాధి మాయమగును! ఆత్మశ్రద్ధత అంతమొందును! జీవనము సౌఖ్యదాయకమగును. జీవించుటకు ఇచ్ఛగింతురు. మీరే పరీక్షించి చూడుడు.

నిష్ఫలను చల్లార్చు వైనికోద్యోగి యొకడు ఈస్ట్ - వైట్‌కు తన కృతజ్ఞతనుచూపుచున్నాడు.

ఒక బ్రిటిష్ ఫయర్ ఫైటర్ చెప్పిన మాటలను విని మీరు కూడా అతిసవలె ఆరోగ్యమును చేకూర్చు త్రోవనే అనుసరించుడు.

అయ్యా,

మీ ఈస్ట్-వైట్ బిళ్లలు కొన్ని నెలల నుండి నాకంతో మేలుచేసినవి. నేను చేయు పనిలో ప్రతివారు ధృఢగాత్రులుగా నుండి తమ పనిని సమర్థతతో చేయవలెను. ఆ సమర్థతను కాపాడుకొనగలనని నాకు నమ్మకమున్నది. మీ ఈస్ట్-వైట్‌కు కృతజ్ఞుడను.

Sd. (M. H. M)

అన్ని అంగళ్లలోను, స్టోర్లలోనులభించగలదు

ఈస్ట్ - వైట్


# బొంబయిలో ఇల్లుకూలుట

## మరణించినవారిలో ఎక్కువమంది తెలుగువారు

### ఇట్టివిపత్తులు జరుగకుండ కట్టుదిట్టము లొనర్పవలసిన ఆవశ్యకత

[మా ప్రత్యేక విలేఖరి]

బొంబాయి, జూలై 11:—

బొంబయి నగరమునందలి చర్చిగేటు కిర్లస్ మేనులో అయిదు మేడల ఇల్లు క్రొత్తగా కట్టించుచుండ ఆ ఇల్లు అనూహ్యముగా జూలు 28 వ తేది ఆదివారము సాయంకాలము కూలిపోయినదని అందరకును తెలిసియే యున్నది. ఆనాడు ఆ ప్రదేశమున గాని, మరుసటిదినములలో మర్నాడు గాని, రాశిలో త్రవ్వగా తీయబడినట్టి శవములు 57 యని తేలినది. వీరిలో కొందరిపేళ్లను కనుగొనుటకు కష్టమైనదని తెలియుచున్నది. ఏబదిమందియైనను తెలుగువారని స్పష్టమైనది.

### తెలుగు పనివారు

బొంబయిలోని గొప్పగొప్ప భవనములను మ్యూజియములు, జనరల్ పోస్టు ఆఫీసు, మునిసిపల్ కార్పొరేషను మున్నగునవి, ఇతర యింజనీరింగు పనులు సుమారు 125 సంవత్సరములకుండి కట్టుచుండినవారు (కూలీలు) తెలుగు వారు, వీరందరును నిజాం ప్రాంతములవారు. ఇటీవల కూలినఇంటినికట్టుచుండిన వారు తెలుగువారే. వీరందరును నిరుపేదలు. వారిలో చాలమంది ఇచ్చట కుటుంబములతో నివసించువారు. తమపనిని తాము తృప్తికరముగ చేయువారు. ఇక్కడి మరాఠీలు, ఇతర కూలీలకన్న కొంచెము తక్కువకూలికే పనిచేయుదురు. దెబ్బలాడు స్వభావము లేదు. అందుచేత కంట్రాక్టరు లందరు తెలుగు కూలీలను వగిరుదురు. వీరికి తగిన బస లుండవు. తాము కట్టు ఇండ్లయందు వసతిచేసికొని తమస్త్రీలతోను, పిల్లలతోను కాలము గడపుచుందురు. కడికి బంధువులు, తెలిసినవారు బొంబయిలోని కామాటిపురమున నివసించుచుందురు.

### కూలీలు అచ్చటనే బసచేయుచుండిరి

ఈ క్రొత్తభవనము కూలినపుడును, కూలీల కుటుంబములు, పిల్లలతోటి అచ్చటనే బస చేసికొను చుండినందున, వారందరును గండమునకు ఆహుతియైరి. ఏబదిమంది ఎక్కువగనో స్వల్పముగనో గాయములను పొంది ఆస్పత్రులలో చికిత్సపొంది ప్రాణములకాపాడుకొనిరి. ఇల్లు కట్టించునపుడు ఉపయోగించిన సిమెంటు, ఇనుము పనికిమాలినవి కావనియు, అవి ఎక్కువ కష్టమైనవనియు, మెంటులో ఇనుకు విస్తారముగ నుండె నని యు పలువురు తలంచుచున్నారు. కాని యీ ఆరోపణలు ఎంతవరకు ఆధారములో ప్రభుత్వమువారిచే నియమింపబడికి విచారణసంఘము నిర్ణయింప గలదును. ఏది యెట్లున్నను, కూలీల లోపమని ఒక్కటైనను ఇప్పటికి చెప్పియుండలేదు. బొంబయి మేయరును, ఏ. ఆర్. పి. ఉద్యోగులును, మిలిటరీవారును, ప్రజానాయకులును కూలీల యెడ సంపూర్ణ సానుభూతి చూపుచున్నారు కాని ఇట్టి విపత్తులు ఇక జరుగకుండునటులు తగిన కట్టుదిట్టములను గావించుట ప్రభుత్వమువారియొక్క, మునిసిపాలిటీవారి యొక్క బాధ్యతయై యున్నది.

### పని ఆలస్యంగ జరుగుటకు కారణం

విపత్తు జరిగినది జూలు 28 వ తేది సాయంకాలము. కాని, మున్నటి, ఇరవైనాలుగు అంతటిని సంపూర్ణముగ తీసివేయుటకు జూలై 7 వ తేది ఉదయము వరకును పట్టినది. ఈ రాశిని త్రవ్వుటకు విపరీతపు వానలు కొంతి అడ్డుదగిలినవి. అయినను రాశిలో ప్రాణములనో నెవరైన నుందురేమోయని మొదట మొదట ఆశలుండెను. క్వెట్టా భూకంపము వలన గలిగిన ఇట్టి విపత్తులలో అనేకులు రాసులక్రింద ఎనిమిదిరోజులవరకు జీవించియుండిరని యనెదరు. ఏ. ఆర్. పి. వారు మునిసిపల్ ఎంజనీరింగు శాఖ, ఫైరుబ్రిగేడు, కాంగ్రెసు ప్రజాసేవకమండలి కలిసి పనిచేసియుండిన మరికొందరు జీవించియుండెడివారని ఇచ్చట అనేకులు ఆశపడిరి. ఒకఇల్లు కూలినపుడు, ఆ రాశిని తీయుటకే ఇంత వ్యవధి జరిగినపుడు వైరి వర్గపు బొంబులవర్షమువలన అనేక ఇండ్లు కూలినపుడు గతియేమియని "వైస్రాయ్ ఆఫ్ ఇండియా" "బొంబయి క్రానికల్" పత్రికలు తీవ్రముగ విమర్శించినవి. తెలుగు కూలీలు, అనుభవజ్ఞులగు, నియమించియుండినచో వారు రెండుమూడురోజులలో అంతరాశిని తీసివేసి యుందురని పలువురు పత్రికలకును వ్రాసిరి. ఈ యంశము విచారణసంఘమువారి యెదుట రాగలదు.

### మేయరుగారి వైఖరి

ఇట్టి సందర్భములలో మేయరు, యూనస్ మెహరాలీగారు, కార్పొరేషనులో గాయములైన, చనిపోయిన వేదవారియెడ తమ సానుభూతిని తెలిపి బొంబయి వదలి పూనాకును మద్రాసుకును వెళ్లియుండుట గర్హదృష్టకరము. కాని పత్రికల విమర్శయాది, అయిదు రోజుల సిమ్మటనైనను సహాయనిధిని స్థాపించి సంగులకు కొంత ఊరడింపుగనే యున్నది. ఈ పేదకుటుంబములకు సహాయముచేయుటకు కాంగ్రెసు కమిటీవారును తెలుగు సేవాసంఘమువారును గూడ పూనుకొని కుటుంబములతో మాటలాడి, గాయములు తగినవారికిని, చనిపోయినవారి బంధువులకును తాత్కాలికముగ ఆహారమును, బట్టలను ఇప్పించుచున్నారు. ఈనెల 17 తేదినాడు కారనరు ప్రథమవిచారణను జరిపింతురు.

### తెలుగు సేవాసంఘంవారి సహాయం

తెలుగు సేవా సంఘపోషకులగు డి. బి. నారాయణరావు విఠల్‌శాయనగారు రు 101 విరాళమునిచ్చిరి. మరికొందరును కొద్దికొద్ది మొత్తములు నిచ్చిరి. కార్యనిర్వాహక సభ్యులు కొందరు ఆస్పత్రులకు వెళ్లియు, చనిపోయినవారి బంధువులను పరామర్శియు సహాయము నొసగుచున్నారు. వారందరకును ద్రవ్యసహాయము లభించునను ఆశ కలదు. కాని 57 మంది ప్రాణములు పోగొట్టుకొనుటయు 50 మంది గాయములను పొందుటయు విషాదకరముగనున్నది. చనిపోయినవారిలో స్త్రీలును, బాలబాలికలును గలరు

## నంద్యాల హైస్కూలు అభివృద్ధి

నంద్యాల, జూలై 10:—

నంద్యాల పురపాలకసంఘము తరపున చేర్మన్ గారగు శ్రీయుత ఎలిశెట్టి కొండయ్యశెట్టిగారును, జనాబ్ దాదేఖాన్ ఖిరాని సాహెబుగారును, కనిమడగు అగు శ్రీ హైదర్లీ ఖాన్ బి. ఏ. గారును మద్రాసు రాష్ట్ర విద్యాశాఖాధికారి కర్నూలు కేతేంచినపుడు రాయబారము పడలి, నంద్యాల పురపాలకోన్నత పాఠశాలకు ప్రభుత్వమువారు ద్రవ్య సహాయము చేసినదనియు, జిల్లాబోర్డు వారి చేకొంత విరాళమును పాఠశాలా నిర్వహణకై యిప్పింపవలసినదిగాను కోరుచు ఒక నివేదికను అర్పించి సంప్రదించిరి.

రాయబారవర్గమువారు దల్పిన వదాన్యతను సానుభూతితో నాలకించి, ఆ విషయము నాలోచించి పురపరిపతిని సహాయపడ ప్రయత్నింతు మని రాష్ట్ర విద్యాశాఖాధికారి తెలియబర్చినటుల తెలియుచున్నది (స్వ. వి)

## నంద్యాలలో కలరా

నంద్యాల, జూలై 10:—

యీపురమున మొన్నటినుండి కలరా వ్యాధి తీరుగా ప్రారంభమైనది. ఆలమూరు గ్రామవాస్తవ్యులగు ఒక కోమటిస్త్రీ కలరాదగిలి బుధవారం రోజున మరణించెను. నిన్నటిరోజున ఒక స్త్రీకి, నేడు యిరువురికును కలరా తగిలినది. పురపాలకసంఘమువారు ఉచిత నిరోధనచర్యల గైకొనుచున్నారు. (స్వ. వి.)

## అనంతపురంలో కలరా

జూలై 11:—వారంరోజులుగా అనంతపురంలో కలరా వ్యాపించినది. ఈ వారములో సుమారు 40 మందికి వ్యాధి సోకి 30 మంది గతించినట్లు తెలిసినది. మునిసిపల్ ఆరోగ్యశాఖవారు వ్యాధివ్యాపింపకుండ తగు శ్రద్ధతీసుకొనుచున్నారు. ఇప్పటికే 5, 6 వేల మందికి కలరా ఇంజక్షన్ వేసినట్లున్నది. చేడబావులలో నీటిని శుభ్రపరచుచున్నారు. జిల్లామేజస్ట్రీటుగారి పుత్తరువుపై పాత ఊరిలో సినిమా, కొన్ని స్కూళ్లును మూసివేయబడినవి. వారవారము జరుగుసంతకూడ నిలిపివేయబడినది. (స్వ. వి.)

## అనంతపురం సహకారోద్యోగుల సమావేశము

జూలై 11:—అనంతపురం జిల్లాలోని కో-ఆపరేటివు డిపార్టుమెంటు సూపర్‌వైజర్లును ఇన్‌స్పెక్టరులును 2, 3 రోజులుగా ఇచట సమావేశమై యున్నారు. ప్రతిసంవత్సరము వారికి నూతన విషయములను గురించి ప్రభుత్వోద్యోగులు ఉపన్యసించుచుందురు. నిన్నటిదినము జిల్లా అగ్రికల్చరు ఆఫీసరు శ్రీ వి. యస్. సుబ్బరాచార్యులుగారు వుపన్యసించుచు ఆహారధాన్యములను ఎక్కువగా ఉత్పత్తిచేయుటకు కృషిచేయవలసినదిగా ప్రబోధించిరి. డిప్యూటీ రిజిస్ట్రారు వంకటరత్నంపంతులుగారు అధ్యక్షతవహించిరి. (స్వ. వి)

## కీ॥ శే॥ జల్లు వెంకటసుబ్బారావుగారి ధర్మములు

### విద్యాభివృద్ధికై వెక్కు విరాళము

(స్వకీయ లేఖిని)

బందరు, జూలై 11:—

బందరులోని వర్తక ప్రముఖులును, బ్యాంకర్లును, జవిరాందాసులు నగు లేటు జల్లు వెంకటసుబ్బారావుగారు ఏర్పాటుచేసిన ప్రకారము నిన్న 8-7-42 వ తేదీన వారి దినవారము తిథులలోనూ ఈదినము ధర్మములు చేయబడెను. శ్రీ సుబ్బారావుగారు భక్తులును, స్వయంవ్యవసాయముతో లక్షల అధికారి అయినని పాఠకులు గ్రహింపగోరుగాక. లోగ. భద్రాద్రిలోని శ్రీరాములవారి దేవాలయములోని ధ్వజస్తంభమునకు బంగారు లాంతరు వేయించిరి. బందరువద్దయున్న నిలకలపూడిలో వేంచేసియున్న శ్రీ కేశవస్వామి క్షేత్రమునకు భక్తులకుపయోగార్థము రూ. 8000/-ల ఖర్చుతో గొప్ప మంటపము నిర్మించిరి. అనేక దేవాలయములలో ధ్వజస్తంభప్రతిష్ఠ చేయుటకు గాక బ్రాహ్మణ యవనులకు పరులకు దేవీనవరాత్రులందు ప్రతిసంవత్సరము రెండు మూడువేల రూపాయల బహుమానము నిచ్చెడివారు. బందరు రాబర్టసన్ పేటలో నాల్గు వైపుల గెట్లను నిర్మించుటకు రూ 10000 లనిచ్చి ఆ గేట్ల నిర్మాణమునకు అవసరముగా నున్న సొమ్ము నిచ్చుటకు ఏర్పాట్లుచేసిరి.

### ధర్మముల వివరములు

(1) బందరులోని శ్రీ ఆత్మూరి లక్ష్మీనరసింహాపోమయాజి వైశ్య సమాజమునకు చెందిన విద్యార్థులకు ఉచిత వేతనముల నొసంగుటకు మూలధనము రూ 1116 లును (2) బందరు హిందూకాలేజీ హైస్కూలులోని నిపుణత్వము గల విద్యార్థులకు శ్రీ జల్లు వెంకటసుబ్బారావుగారిపేర బహుమతుల నిచ్చుటకు మూలధనము 1000 లు (3) ఆర్యవైశ్య మహాసభ సెంట్రల్ కమిటీ సహాయార్థము, అనగా వడ్డీనిమాత్రమే వాడుటకు రూ 500లు (4) రాజమండ్రిలోని వైశ్యయువతీ విద్యాలయంలో శ్రీ సుబ్బారావుగారిపేరున హాలు నిర్మాణమునకు రూ 300 (5) బెజవాడవద్దయున్న సీతానగరంలోని ఆంజనేయస్వామి దేవాలయములో జపశాల నిర్మాణమునకు రూ. 300-(6) బెజవాడలోని శ్రీరామవిజయామృత ఆశ్రమము బిల్డింగుసిధికి రూ. 300 (7) బెజవాడలోని శ్రీ దుర్గా మల్లేశ్వరస్వామి దేవాలయములో యతీశ్వరునికుకు మూలనిధిక్రింద రూ 300 (8) బందరులోని పాంగు వేదపాఠశాలలోని విద్యార్థుల భోజన వసతికి మూలధనముక్రింద రూ 300 (9) బందరులోని స్మార్తసాహిత్యపాఠశాలకు పఠనీయగ్రంథములదేర్పాటుకు రూ 200. 10. బెజవాడలోని వైశ్యవిద్యార్థి పోషణసంఘ సహాయార్థము రూ 100. 11. బృందావన గోసంరక్షణ సహాయార్థము రూ 116/- 12. బందరు ఖొబ్బల్లి పేటలోయున్న శ్రీ నాగేశ్వరస్వామి దేవాలయములో కట్టబోవు శ్రీశంకర మఠమునకు రూ 100. 13. మువ్వలపల్లయ్య సిద్ధాంతి గారు పంచాంగం అచ్చొత్తించుటకు రూ 116/- 14. తెనాలివాస్తవ్యులు శ్రీ ములుకుట్ల వీరరాఘవయ్య శాస్త్రిగారికి సరస్వతీదానముక్రింద రూ 100. 15. బందరులో భాగవతారుగానైన శ్రీ ముదుంబై కృష్ణమాచార్యులు (Scholor) గారికి రు 116/- 16. పండితులకు, వైశ్యపత్రికలకు, యితర సంస్థలకు రూ. 2000/-లు 17. దశ, షోడశ దానముల క్రింద రూ. 1000/- 18. గృహదానమునిమిత్తం శ్రీ గుమ్మలపల్లి శ్రీరామమూర్తిగారికి రూ. 1000-

19. బందరులోని శ్రీ కన్యకాపరమేశ్వరి దేవాలయము, మునిసిపల్ పార్కువద్దయున్న శ్రీ భద్రాద్రిరాములవారి దేవాలయము, ఉదయం సుబ్రహ్మణ్యం వర్యువద్ద యున్న శివాలయమునకు బందరులోని సాంప్రదాయ సాహిత్య వేదపాఠశాలలోని బ్రహ్మశ్రీ వేమూరి నరసింహశాస్త్రి పండితునకును శ్రీ మలపాక వంకటసెలంగారికి (స్లేటరు సుబ్బాస్తా) శ్రీ భట్టిప్రోలు సత్యనారాయణగారికి, ఒక జ్ఞాతికి, ఒకొక్కరికి బందరు తాలూకా వెన్నూరు గ్రామములోని మాగాణిగూమి ఒక ఎకరమును సర్వమాన్యముచేసిరి.

పై ధర్మములు, ఇతర నీదసానల పనికొరకు మునకును శ్రీ సుబ్బారావుగారి కోర్కె ప్రకారము కర్మసందర్భమున రు 25000/-లు ఖర్చు చేయబడెనని తెలియుచున్నది.

## బీరాల హైస్కూలు

### తరగతులు తీసివేసినందుకు అధిక్షేపణ

బీరాల, జూలై 10:—

గుంటూరు జిల్లాబోర్డుయొక్క నష్టమును భర్తీచేయుటకు బోర్డువారు కొన్ని చర్యలు తీసుకొనిరి. అందు బీరాల హైస్కూలులలో 4, 5 తరగతులు 15-6-42 నుండి తీసివేయడమువల్ల స్థానికవిద్యార్థులు చాలాఇబ్బందులు పడుచున్నారు. అందువల్ల పైచర్యను నిరసించుచు, తిరిగి 4, 5 తరగతులను యథాప్రకారము సాగింప గుంటూరుజిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసరుగారిని కోరుచూ స్పెషల్ ఆఫీసరుగారివద్దకు పై విషయములో ప్రెసిడెంటును రాయబారము వెళ్లుటకు అధికారమిచ్చుచు బీరాల పేరాల పంచాయతీబోర్డులు నిన్న జరిగిన ప్రత్యేకసమావేశములలో ఏకగ్రీవముగా తీర్మానములు గావించినవి. అట్లే బీరాల పత్రికారచయితల సంఘంవారును, బీరాల పేరాల విద్యార్థుల సంరక్షుల సంఘమువారును తీర్మానములు గావించిరి. (స్వ. వి.)

## మదరాసు రేడియో

### మంగళవారం, జూలై 14

కార్యక్రమ వివరాలు

(211; 41.27; 60.98 మీటర్లు)

వార్తలు

తెలుగులో వార్తలు, ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం; సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. (ప్రత్యేకం) ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం. మధ్యా. 1-30 గం; సాయం. 6-0 గం; రాత్రి 9-20 గం. వాణిజ్యవార్తలు. సాయం. 6-15 గం స్థానిక వార్తలు, రాత్రి. 9-15 గం. బి. బి. సి. వార్తలు, కార్యక్రమం, రాత్రి. 9-30 గం. నుండి 10-0 గం.

### ప్రసంగాలు

వర్తమాన విషయాల ప్రసంగం. ఉద. 7-40 గం. పిల్లలకై ప్రసారం. (తెలుగు) సాయం. 4-0 గం. నియమాలు మనుష్యులు భిన్నతత్వాలుగూర్చి తెలుగు ప్రసంగం. రాత్రి. 7-0 గం. ఆహారోత్పత్తిగూర్చి ప్రసంగం. రాత్రి 9-0 గం. గ్రామీణులకై ప్రసారం. (తెలుగు) సాయం. 6-35 గం.

### సంగీతం

యస్. సురభి (గాత్రం) ఉద. 8-30 గం. సాయం. 5-45 గం; 6-45 గం. జి. యస్. పంచనాథ (గాత్రం) మధ్యా. 2-30 గం; సాయం. 5-0 గం. పి. వెంకటరామయ్య (మురళి) రాత్రి. 7-15 గం; 9-30 గం. యం. రాజగోపాలశర్మ (గాత్రం) రాత్రి. 7-45 గం. నుండి 9-0 గం.

### గ్రామఫోను రికార్డులు

ఉద 7-0 గం; 7-50 గం; 8-10 గం; మధ్యా 1-35 గం; సాయం. 4-30 గం; 8-20 గం.

## మదరాసు ధరలు

### వేరుసెనగ

చెన్నపురి, జూలై 13:—

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్టాగెడ్డింగులు)

| | |
|---|---|
| క్రొత్తరకం మెషికొప్పు ఆఫీసురకం | 44-8-0 |
| | 45-0-0 |
| వేరుసెనగనూనె (ఇంగ్లీషుకాండి 500 పౌనులు గలది 1-కి) చెల చెక్కురకం | 96-0-0 97-0-0 |
| ఎక్సెల్లర్ | 100-0-0 |
| టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి | 12-4-9 |
| ఆముదము (మిల్ డిలివరి) ఎక్సెల్లరు | |
| ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం | 135-0-0 140-0-0 |

### స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూలై 13:—

జపాను పట్టువలె కనబడునూలు (5 పౌనుల కట్ట) రు. అ. పై.

| | |
|---|---|
| 34/2 నిప్పాన్ చలవరకం | 17-13-0 |
| 34/2 కనుగ చలవరకం | 18-14-0 |
| 34/2 నిప్పాన్ చలవరకం | — |

జపాను రెయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట) 150 (ఏ)

| | |
|---|---|
| ఫూజి 34-0-0 (150 నెం. 1) | జోతి 35-0-0 |
| 2/150 స్టార్ ఎలిఫెంటు (10 పౌనులు) | 44-0-0 |
| 2/120 కెమెలి | స్టాపులేదు |
| 2/120 స్టార్ ఎలిఫెంటు | ,, |

జపాను రెయాన్ నూలు (డబుల్సు)

| | |
|---|---|
| మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదెరంగు | 9-10-0 |
| 40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు | 7-8-0 |
| 60 నెం (5 పౌనులు) బూడిదెరంగు | 11-8-0 |
| 80 నెం (5 పౌనులు) | 14-8-0 |

(కోయంబత్తూరు మిల్లునూలు)

మదరాసు ధరలు

| | |
|---|---|
| 20½ కంబోడియా (10 పౌ॥ కట్ట) | 9-10-0 |
| 40 నెం రంగనిలాసు (10 పౌ) | 14-14-0 |
| 40 నెం కామధేను (10 పౌను) | 14-14-0 |
| 60 నెం పయనీరు (5 పౌ) | 11-8-0 |
| 60 నెం (5 పౌ) | 11-8-0 |
| 80 నెం. పయనీరు (5 పౌనులు) | 15-8-0 |
| 80 నెం. | 14-8-0 |
| 100 నెం. పయనీరు ,, | 20-0-0 |
| ,, ఇతర నక్షాలు ,, | 19-0-0 |
| 28 నెం (10 పౌ) | 12-8-0 |
| 30 నెం ,, | 12-10-0 |
| 32 నెం ,, | 12-12-0 |

## చక్కెర

మదరాసు జూలై 13:—

| | |
|---|---|
| ప్యారీ యస్. యస్. ఓ. ఆర్. | |
| నెల్లికుప్పం | 32-2-6 |
| మదరాసు ధర | 34-2-9 |
| "సామర్లకోట" | 36-12-9 |
| "ఉయ్యూరు" | 36-12-9 |
| "మాండియా" | 36-12-9 |
| "మోతిపూరు" | 37-9-9 |
| "కాన్‌పూరు" | 37-2-9 |

* హాం దూష్థాన్

### మీ గృహరంగమును కాపాడుకొనుడు

జీవితము నేటివలె యింత అనిశ్చయముగా యెన్నడును లేదు. యింతకు మున్నెన్నడును భీమా యింత అవసరముగా నుండలేదు. ఇది మీ ఆశ్రితులకు నిశ్చయముగా జీవనోపాధిని కల్గించును. పాలసీదారుని ఆర్థిక మానసిక ఆందోళన నుండి తప్పించును. ఇంకే యితర విధానము గూడ తీర్చని అవసరము లన్నిటినీ భీమా పాలిసీ తీర్చును.

* కో-ఆపరేటివ్ ఇన్సూరెన్సు సొసైటీ లిమిటెడ్.

ఈ క్లిష్ట పరిస్థితులలో సివిలియనులకు అన్నివిధములను రక్షణలను యిచ్చును. భీమా చేసికొనుటకు ఉన్న దానిని హెచ్చించుటకు యిదే తరుణము. కావున యిపుడె చేయుడు.

హెడ్డాఫీసు:
6-ఎ, సురేంద్రనాథ్ బెనర్జీరోడ్డు,
కలకత్తా.

మద్రాసుబ్రాంచి:
7/67, జైల్ రోడ్డు
కోయంబత్తూరు.

స్త్రీలకు కుసుమవ్యాధి, ఋతుసంబంధమైన జబ్బులు, వంధ్యత్వము, గర్భస్రావము, గర్భాశయసంబంధమయిన వ్యాధులు

సుందరి సంజీవని

(వీనుగ మార్కు)

వాడినచో అమోఘముగా కుదుర్చబడును.

వెల:—సీసా 1-కి రూ. 1, 3 సీసాలు రూ 2-10 లు.

మకరధ్వజ వటి

(బంగారు మిళితమైనది)

ఇంద్రియస్ఖలనము, స్వప్నస్ఖలనము, పుంస్త్వహీనత, నరముల బలహీనతకు శ్రేష్ఠమయినదిగా నిరూపింపబడినది.

వెల:—30 మాత్రల సీసా ఒకటికి రూ. 3.

UNJHA PHARMACY

ఉంఝా ఫార్మసి

గాంధీరోడ్, అహమ్మదాబాదు, బొంబాయి 2, పూనా సిటీ, ఉంఝా.

ఏజంట్లు:— వెంకటేశ అండ్ కో., ట్రంక్‌రోడ్, నెల్లూరు.

షరా:— అన్నిచోట్ల ఏజంట్లు కావలెను. కోరువారికి ధరల జాబితా ఉచితము.

బలహీనమగా, నిరుత్సాహముగా నున్నందున అతని శిక్షణ పోయినది. చురుకుదనము, ఆరోగ్యము, ఉత్సాహము, శక్తి, బలముండీగాని జరుగుట కలదు

వాటర్‌బరీస్ కాంపౌండులో నార్జిల్, శిలాజిత్, కోకా, లోహము, ఫాస్ఫరస్ కలవు. ఎముకలను, కండరములనీ అనుకూలించు పదార్థములన్నీ ఇందు కలవు. శరీరమునకు రక్షణ కొరకు సంగము. అలసటను తొలగించును. అతి శీఘ్రముగా మానికత ఉత్పాదనమగును. మీపిల్లలకు వాటర్‌బరీస్ కాంపౌండుకు మించినది లేదే లేదు. శీషీకి ఒక రూపాయి కొనుడు. రెండు సైజులు 8 ఔ॥ 16 ఔ॥ రూపాయలు.

వాటర్ బరీస్
కాంపౌండు
దేహదార్ఢ్యమునకు

సీలుచేసిన
గుడ్డసంచులలో
శుభముగా నుండును.




స్టేన్సు
శ్రేష్ఠమైన ప్రత్యేక ముడి నీలగిరి
కాఫీ

మా సీలువేయబడిన గుడ్డసంచి ప్యాకింగువలన, శుభ్రమైన కాఫీ విక్రేతలకు సప్లయిచేయకలుగుచున్నాము మంచిది, పాడవపోవు. మొత్తము తూకములో పగిగా నుండును మీరు స్టేన్సుకీ ఆర్డరుయిచ్చినచో, మోసపోరు. మీరు మంచి కాఫీని పుచ్చుకొనదల్చిన, దాపునవున్న స్టాకిస్టులవద్ద 8 లేక 7 పౌనుల సంచిని కొనుడు 10 పౌన్లు, 30 పౌన్లు గోనె సంచులను మద్రాసు రాజధానిలోను, బొంబాయికి దక్షిణపు వైపునను గల యే రైల్వేస్టేషనుల వద్దకైనను ప్రత్యేకముగా ఉచితముగా డెలివరీచేయబడును.

10 పౌనుల బస్తా నీలగిరి కాఫీ ప్యాకింగు రైలుద్వారా,
"ఎ" సైజు యిక్కట్టా లోటు కూ: 8 8 0
30 పౌనుల బస్తా నీలగిరి కాఫీ గూడ్సు లెయినుద్వారా
పిక్కెర్ లోటు కూ: 24 14 0
"ఎ" సైజు ఎక్కట్టా లోటు కూ: 22 0 0

వివరములకు

టి. స్టేన్సు అండ్ కో. లిమిటెడ్.,
ఊటీలోను ఏవంట్లు
ది యునైటెడ్ కాఫీ సప్లయి కంపెనీ,
లిమిటెడ్, కోయంబత్తూరు.
అన్నిపట్టణములలో యేజంట్లు కలరు.
మద్రాసు విక్రయములు జరుపబడును వారుకొరకు:
వి. కృష్ణ అండ్ కంపెనీ,
12 అండ 13 బ్రాడ్‌వే, మద్రాసు.

కుష్టు, బొల్లి, పగిరా
మేహమస్పులు, నెర, సవాయి వ్యాధులకు గ్యారంటీ చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రాప్రయిటరు, వి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోలాలపురం, తూర్పుగో॥ జిల్లా.


# పరోనెజ్‌కై భీషణ సంగ్రామం

(1-వ పేజి తరువాయి)

లసినవారికి. కాని ఒక పెద్ద జనావాసములో కొంతభాగ మింకను వారిచేతులలో నున్నది ఈ జనావాస మెక్కడనున్నదో నిశ్చితముగా తెలుపలేదు. కాని ఎంతో నష్టము కలిగినను పరేశత్రువును ఈ జనావాసము నుండి లేవగొట్టి, డాన్‌నది వెనుకకు నెట్టవలెనని ప్రవదావిలేఖిరి వ్రాసెను.

పరోనెజ్‌కై యుద్ధము జరుగుచున్న ప్రదేశముయొక్క నైసర్గిక స్వరూపము గమనింపదగియున్నది. కాను, పరోనెజ్ నదుల సంగమప్రదేశమునకు మధ్యగా ఈ పట్టణమున్నది. దాదాపు 50 మైళ్లవరకు ఈ రెండు నదులు ఏకముఖముగా ప్రవహించుచున్నవి. ఈ రెండునదుల మధ్య 10 నుండి 12 మైళ్ల భూమి మాత్రము కలదు ఈ ప్రాంతమునకు పూర్వభాగమున, పరోనెజు నది దక్షిణ తటమున ఎత్తయిన ప్రదేశములో పరోనెజు పట్టణముకలదు.

## హిట్లరు తొందరకు కారణము

లండను, జూలై 13:—

మాస్కోవియటువార్ న్యూస్ అను బిత్తికలో సోవియట్ కర్నలుగా విరలాఫ్ ఈ క్రింది విధముగా వ్రాయుచున్నాడు:—

"హిట్లరు తొందపడుచున్నాడు. ఈతొందరకు రెండుకారణములు కలవు. 1. ఐరోపాలో రెండవరంగ మేర్పడునను భయము 2 రష్యాలో మరియొక శీతకాలము గడపవలసివచ్చిన చాల అవస్థ పడవలసి వచ్చునను భయము. ఇంత ఆత్రముగా నుండుటవల్లనే పరోనెజును జర్మనులు పట్టుకొనిరని హిట్లరు జూలై 7 తేదీన ప్రకటించెను. పరోనెజ్ యింకను సోవియటు సైనికులచేతులలోనే యున్నది. ఈ తొందరవల్ల హిట్లరు యేమి సాధింపదలచుచున్నాడు? మాస్కోకును రాస్టాఫ్‌కును మధ్యగల రాకపోకల మార్గములను బంధించి, మాస్కోకును కకాసియసు నూనెనులకును సంబంధము లేకుండచేసి, ఉత్తరోత్తర కకాసియసు నూనెగనులను వశపరచుకొనవలెనను ఉద్దేశ్యముతో పరోనెజ్ ఉత్తరమున నున్న రష్యాసేనలకును, దక్షిణమునున్న రష్యాసేనలకును సంబంధము లేకగొట్టవలెనని హిట్లరు ప్రయత్నించుచున్నాడు.

## పరోనెజ్‌వద్ద యుద్ధము
## శత్రువుల త్రిశూలాకార గమనము

మాస్కో, జూలై 12:—

రష్యా దక్షిణప్రాంతములతో ఉత్తర ప్రాంతములను కలిపేటటువంటి రైలుమార్గముల ముఖ్యస్థానముల నాక్రమించుటకు జర్మనుసేనలు త్రిశూలాకారముగా మూడు ముఖములుగా ముందుకు పోవుచున్నవి. పరోనెజ్ మీదకు కొంతసేనయున్నూ; కాంటిమీరోవ్కా మీదకు కొంతసేనయున్నూ లిసిచాంస్కు మీదకు కొంతసేనయున్నూ ముందుకు పోవుచున్నవి.

పరోనెజ్ గతి ఏమి అగునో చూడవలసియున్నది. దానిని బట్టియే యీయుద్ధ పర్యవసానం నిర్ణయం కావలసియున్నది. ఈ రైలు మార్గముమీద పరోనెజ్ చాలా ముఖ్యమైన కూడలిస్థానము. తంతివార్తల కిది కూడలిస్థానము. ఈ ప్రాంతమంతయు మంచి నల్లరేగడిభూమి విస్తారముగా పంటగల ప్రదేశము. ఇచటి పైరులు బాగా పండి కోరకు సిద్ధమగుచున్నవి.

కర్స్కు-వద్దనుండియు, ఖార్కోవ్-వద్దనుండియు, జర్మను విమానదళములు వచ్చి ఇచట కొన్ని ముఖ్యప్రదేశములలో కేంద్రీకరించుచున్నవి. ఒక్కొక్క ప్రదేశంలో మొట్టమొదట 50 లేక 70 జర్మనువిమానాలు మాత్రమే యుండెను. కాని, ఆకస్మికంగా అనటకు 500 లేక 600 జర్మనువిమానాలు వచ్చి చేరుచున్నవి.

గత శీతకాలంలో జర్మనీలో జర్మనులు అపారంగా విమానాలను నిర్మించారు. అనేక యుద్ధ యంత్రపరికరములను విశేషంగా నిర్మించారు. అందు కొరకై జర్మను ఫ్యాక్టరీలలో పని చేయు నిమిత్తం జర్మన్ జయించినట్టి రాజ్యాలలోని జనములను నిర్బంధించి తీసికొనివచ్చి పనిచేయించారు వసంతఋతువు వచ్చేటప్పటికి 10 వేలు లేక 11 వేలు విమానములను జర్మనులు క్రొత్తగా నిర్మించుకోగల్గిరి. వీనిలో సుమారు 5 వేలు లేక 6 వేల విమానములు యుద్ధరంగంలో ప్రథమశ్రేణిలో నిలువగల్గినవై యున్నవి. యుద్ధరంగంలో ముందుకు కొన్ని విమానాలు పంపబడితే, వెనుక రిజర్వులో మరికొన్ని విమానాలు ఉంచబడుచున్నవి. జర్మను విమానాలు అతి త్వరగా ఒక యుద్ధరంగమునుండి మరొక యుద్ధరంగమునకు పంపబడుచున్నవి. ఈరీతిగా విమానబలమును నడిపించుటకై జర్మనులు తమ శక్తిసామర్థ్యములను కేంద్రీకరించుచున్నారు. కొలదిదినములక్రిందటనే రష్యాలోని ఒకయుద్ధరంగములోనుండి మరొక యుద్ధరంగములోనికి జర్మను యుద్ధవిమానములతో రహస్యముగా పంపబడెను అని రష్యాలోని రెడ్‌స్టార్ పత్రిక వ్రాసెను. విమానదళములకున్నూ క్రిందనేలమీద పోరాడేపటాలములకున్నూ చాలా సన్నిహితసహకార్యముండవలె నని రష్యన్ పత్రికలు నిరంతరముగా వ్రాయుచున్నవి.

## టిమెషెంకో సైన్యము లేమగును?

లండను, జూలై 12:—

అనలిస్టు ఇట్లు వ్రాయుచున్నాడు:—

డాన్‌నదిని జర్మనులు ఎన్నిచోట్ల దాటగల్గినప్పటికిని జర్మనుసేనానియందంజకుండు ఎట్లు చేయునో చూడవలసియున్నది. సరాసరిగా గాస్టోవుమీదకు జర్మనుసేనలు దండెత్తి డాన్‌నది దిగువనుకూడా దానిని దాటుటకు యత్నించునా? అదేసమయంలో విమానముల మీదను నావలమీదను అకోవుసముద్రము మీదుగా జర్మనుసేనలను దింపి రష్యనుసేనల వెనుకవైపుకు పోయి అచటి రష్యనుసేనలను అరికట్టి స్తంభింపజేయునా? ఉత్తరమున మాస్కోయుద్ధరంగమువద్ద నున్న జర్మనుసేనలమీదకు పోవలెనని యత్నించుచున్న దక్షిణరంగములోని రష్యను సేనలను కదలనియ్యకుండా వాన్ బాక్ (జర్మను సేనాని) బంధింపవచ్చును.

టిమోషెంకోగారి సేనలు అంతకంతకు శత్రువు నెదిరింపజాలని స్థితిలోనికి వచ్చుటవల్ల బహుశః జర్మనుసేన లిక అజోవుసముద్రముమీదుగానే విమానాలమీదను, నావలమీదను వచ్చి రష్యనుసేనల వెనుకవైపునకే దిగవచ్చును.

## కొత్తరకపు జర్మనుటాంకు

రోమ్, జూలై 12:—

జర్మను లొక క్రొత్తరకపు టాంకును నిర్మించిరి. ఈ టాంకును డాన్ నదీప్రాంతమున ప్రయోగించుచున్నారు. ఈ టాంకు కోడిగుడ్డు ఆకారముగా నున్నది. ఈ టాంకులలో సామగ్రులను సైనికులను కూడా రవాణా చేయవచ్చును. గత సంవత్సరమున జరిగిన రష్యాయుద్ధములో నేలయంతయును బురదగానున్నప్పుడు జర్మను టాంకులు మార్గము ముందుకు వడిగా పోగలెను. జర్మను సైనికులను గొంపోయెడి మోటారులారీలు మాత్రం వెనుకబడుచుండెను. అందువల్ల యిప్పుడీ క్రొత్తరకపు టాంకులు నిర్మింపబడినవి. ఇవి చాలా పెద్దవి. ఈ టాంకులలో చాలామంది సైనికులుకూడా తీసికొనిపోబడగలరు.

## టాంకుయుద్ధం అతిభీకరం

మాస్కో, జూలై 12:—

డాన్‌నదీప్రాంతములలో టాంకులయుద్ధం అతిభీకరంగా బ్రహ్మాండంగా జరుగుచున్నది కాని జర్మనులకు అపారనష్టము కలుగుచున్నది. ఒక పోరాటంలోనే 48 జర్మను టాంకులు నాశనమైనవి ఆనాడే మరొక పోరాటంలో 52 జర్మనుటాంకులు తగులబడినవి. మరొకప్రక్కన రష్యనుసేన రెండుదినములలో 171 జర్మనుటాంకులను నాశనము చేసెను.

## కాకసస పరగణాలో
## జర్మనులు ప్రవేశిస్తే

మాస్కో, జులయి 13:—

హిట్లరు ప్రత్యేకవిలేఖిరి యిట్లు వ్రాయుచున్నాడు:—

జర్మనుసేనలు డాన్‌నదిని దాటి వెళ్లిన యెడలను రాస్టావ్ మీదకు స్టాలిన్‌గ్రాడ్ మీదకు దండెత్తి ఆ రెంటిని ఆక్రమించిన యెడలను, రష్యా ప్రభుత్వానికి మూడు విధములుగా నష్టముకలుగును. కాకసస పరగణాలోని కిరసనాయిలు రష్యాకు లేకుండా నష్టమగును. శత్రువశ మగును. అచటి నేలబొగ్గు, ఇనుముకూడా రష్యా గోల్పోవును. అదికూడా శత్రువశ మగును. మూడవనష్టమేమనగా, అచటిగోదుమపంటయంతయును రష్యాకు లేకుండాపోవును. అదికూడా శత్రువశమగును. అందువల్ల రష్యనులు యుద్ధమును నాగించగల్గుటకు కావలసిన వస్తుసామగ్రులు రష్యాకు నష్టమగును.

## కరీలియను భూసంధివద్ద
## రష్యాసేనల దాడి

లండను, జూలై 12:—

రష్యా ఉత్తరప్రాంతమున కరీలియను భూసంధిమీదకు రెండు రష్యను డివిజనులసేన విమానదళములతో సహా దండెత్తి వచ్చెనని నేడు ఆదివారంరాత్రి ఫిన్లండురేడియోలో ప్రకటింపబడెను.

## అక్షరాజ్యాలు-అర్జెంటైన్
## తంతిరేడియో సంబంధములకు
## తెగతెంపులు

మిడ్, జూలై 11:—

ఈసుధ్యన జరిగిన అమెరికన్ రాజ్యాల సమావేశఫలితంగా అర్జంటైనా ఇటలీ, జర్మనీ, జపాను మొదలైన అక్షరాజ్యాలతో తంతి, రేడియో సంబంధాలు తెంపుకోవలసి వుంది. చాల అమెరికారాజ్యాలు ఆ సమావేశానంతరం అట్లా చేశాయి. ప్రసారాలను, రహస్యప్రసారాలలేకుండా గట్టిచర్యలు తైకొంటారు.

## జాతీయయుద్ధముఖ సభ

కరాచీ, జూలై 11:—

ఆగష్టునెలలో ఢిల్లీలో అఖిలభారతసేవనలువారు శాంతిసభ జరుగనుంది. అన్ని రాష్ట్రాలప్రతినిధులూ యీ సభకు వస్తారు, అని తెలిసింది.

# కమ్యూనికేషను శాఖా విభజన

## ఇండియా ప్రభుత్వము ప్రకటన

ఢిల్లీ, జూలై 11:—

నేను ఇండియాదూరదర్శనము కీర్తిగా ఎక్స్‌ట్రార్డినరీ గెజెటు ప్రకటనజేశారు.

"యుద్ధమువల్ల రాకపోకల సౌకర్యములకు సంబంధించిన సమస్యలు చాలా అధికమయినాయి. అందువల్ల కమ్యూనికేషను శాఖను పోస్టు అండు ఎయిరు శాఖ ట్రాన్సుపోర్టు శాఖ అనే పేర్లుగల రెండుశాఖలుగా విభజిదేశాము. వక్కొక్కశాఖ వకసభ్యునికింద వుంచబడెను.

మొదటి శాఖాలో టపాలు, తంతివార్తలు, సివిలు విమానాలు, మెటీయోరాలజీ, రైల్వే లతణ్ణి, సెంట్రలురోడుఫండు, మోటారు బళ్లచట్టములు అనేభాగాలువున్నాయి.

రెండవశాఖలో పెద్దరేవులు, రైల్వేల ప్రాముఖ్యతలు, రోడ్లను జలమార్గములను వుపయోగించుకొనుట, పెట్రోలు పంపకము, ప్రాధాన్యాసరీగాను, రైల్వేశాఖ అనేభాగాలువున్నాయి. రైల్వేశాఖకు యిటుపైని మూడా ఛీఫుకమీషనరే అధికారరీత్యా కార్యదర్శిగా ఉంటాడు. రైల్వేశాఖలో చేరని అంశములకు మరివకకార్యదర్శి వుంటాడు. అతనిని వారు డిపార్టుమెంటులో కార్యదర్శి అని పిలుస్తారు.

## ఉత్కళ అసెంబ్లీ బైఎలెక్షను

కటకు, జూలై 12:—

ఉత్కళ అసెంబ్లీ సభ్యుడైన కిస్టులు సహాయగారు 1942 ఏప్రిలులో చనిపోయారు. అప్పటినుంచి ఆ స్థానము ఖాళీగానే వుంది. దీనికిప్పుడు యెన్నికలు జరుగుతాయి. కాంగ్రెసువారిద్దరున్ను మంత్రిపక్షంవారున్నూ అభ్యర్థులుగా నిలిచారు. నామినేషనుపేపర్ల పరిశీలన రేపు జరుగుతుంది. ఈనెల 29 వ తేదీని వోటింగుజరుగుతుంది.

## ఆంధ్ర కాంగ్రెసు
## శాసనసభ్యులకు విందు

మద్రాసు, జూలై 13:—

మద్రాసు శాసన సభలలోని ఆంధ్రసభ్యులకు రేపు జూలై 14 మధ్యాహ్నం 2 ఘంటలకు మద్రాసు శాంతిసైనికులను ముందు తెలిపినట్లు స్వరాజ్యభవనమునకాక సావుకారుపేట 71, నారాయణ మొదలి వీధిలో కలుసుకొందురు. శాంతిసైన్యవలంటీర్లు గాసనసభ్యులను ఆంధ్ర ఖాదీనిలయము నుండి ఊరేగింపుగా శిబిరమునకు తోడ్కొనిపోవుదురు. అక్కడ శాసనసభ్యులకు డా॥ యు. కృష్ణారావుగారు అల్పాహారపువిందు ఏర్పాటు, అని ఆర్. ఆర్. దివాయిగారు తెలుపుచున్నారు.

## విదేశీయుల రిజిస్ట్రేషన్లు

విదేశీయుల రిజిస్ట్రేషను ఆర్డినాన్సు 1942 క్రిందికి వచ్చి, ఇంకను రిజిస్టరు చేసుకొనినటువంటి విదేశీయులు సాధ్యమైనంతత్వరగా మద్రాసు నగరమున పోలీసు కమిషనరును, జిల్లాలలో పోలీసు సూపర్నెంటును చూడవలసిందనవలసి యిచ్చుచూ మద్రాసు ప్రభుత్వంవారొక ప్రెస్సునోటు జారీచేసిరి.

## ఈజిప్టు యుద్ధము

(1-వ పేజి తరువాయి)

లుకనపట్టినవి. మూ ఫైటరు విమానములు 5 శత్రువిమానములను కూల్చి మిగతవాటిలో కొన్నిటిని పాడుచేసెను. మొత్తం జర్మను ఫైటరు బాంబరు విమానములు మూడు సంఘములుగా ఇచ్చటికి వచ్చెను.

### శత్రునావలకు నష్టము

మెర్సామట్రూ దేవుయొక్క కొనమీదను మెర్సామెట్రూ బెఘాజీల మధ్య నున్న చిన్న శత్రునావలమీదను ప్రయాణముసాగించుచున్న జర్మనుపడ్డయి శకటములమీదను బ్రిటిషువిమానములు సరిచూచి బాంబులు వేయుటవల్ల పెద్దమంటలు బయలుదేరినవి. 3 శత్రువిమానములు కూలినవి. మరికొన్ని చాలావరకుపాడై నిరుపయోగమైనవి.

బెఘాజీరేవులోకూడా శత్రునావలకు దెబ్బతగిలెను.

### శత్రుసైనికులుగల
### విమానములతో పోరు

మెర్సామట్రూ బెఘాజీల మధ్య శత్రు సయినికులను కొనిపోవుచున్న 30 విమానములు దర్శనమియ్యగా బ్రిటిషు విమానములు వాటిని ఎదుర్కొని వాటికి దగ్గరగానున్న ఫైటరు విమానములతోకూడా పోరు ప్రారంభించెను. శత్రువిమానములనుండి సైనికులు తమ సుపాకులను బయటికితీసి బ్రిటిషువిమానములపై గురిపెట్టి కాల్చబోయెను. చివరకు శత్రువిమాన సముదాయము గట్టిదెబ్బలు తగిలి దిశెలకు పారిపోయినది.

మెర్సామట్రూ బెఘాజీల మధ్య నవనల ఆకారమునున్న చిన్న శత్రునావలనేమునిగినట్లు తెలియుచున్నది.

# కె. సంతానంగారు

## కాంగ్రెసు సభ్యత్వకు రాజీనామా

మదరాసు, జూలై 13:—

భారత అసెంబ్లీ సభ్యుడైన కే. సంతానంగారు భారతకాంగ్రెసు మహాసభలో తన సభ్యత్వకు రాజీనామాచేస్తూ తమిళనాడు రాష్ట్రీయకాంగ్రెసుసంఘము అగ్రగణ్యులకు యీలాగు వ్రాశారు.

"ప్రస్తుతము కాంగ్రెసు సంఘములలో సభ్యులుగావున్నవారవలంబిస్తూవున్న పద్ధతులు నామోదించజాలనివారు వాటిని మార్పించుటకొరకు ప్రచారము చేయుటకు వారికి స్వాతంత్ర్యముండవలెను. ఈ స్వాతంత్ర్యము లేకపోతే కాంగ్రెసు సజీవమైన రాజకీయపక్షముగా వుండజాలదు. ఇపుడు కాంగ్రెసు వారవలంబిస్తున్న పద్ధతి మారకపోతే దేశంలో రాజకీయాభివృద్ధి పూర్తిగా నిలిచిపోతుంది. భారతజాతి కంతటికీ గొప్ప అనర్థకము కూడా కలుగుతుంది. కాంగ్రెసు పద్ధతి మారవలెనని ప్రచారముచేయుటకు నాకధికారము లేనియెడల నేను కాంగ్రెసులో వుండి దేశమునకు సేవచేయజాలను గనుక భారత కాంగ్రెసు మహాసభ, తమిళనాడు కాంగ్రెసు సంఘము, భారత కాంగ్రెసు సంఘము, భారత అసెంబ్లీ మొదలైన వాటిలో నా సభ్యితల కన్నిటికి నేను రాజీనామా నిస్తున్నాను. భారత అసెంబ్లీ కాంగ్రెసు పార్టీ నాయకుడగు భూలాభాయిదేశాయిగారికి కూడా నేను వ్రాశాను."

## రైల్వే భూములలో పంటలు

మద్రాసు ప్రభుత్వపు ప్రెస్సునోటు ఇట్లు తెలుపుచున్నది:—

ఆహారపదార్థములను పండించుటను ప్రోత్సహించుటకుగాను రైల్వే పోరంబోకులలో సాగు జరుపుటకు అనుమతించవలసినదని ఈ రాష్ట్రంలోని రైల్వేల అధికారులకు మద్రాసు ప్రభుత్వంవారు వ్రాసిరి. తమ లాభానికి భంగములేకుండా సాగుచేయగల అట్టి భూములను కవులు కిచ్చుటకు బెంగాలు-నాగపూరు రైల్వేవారు అంగీకరించిరి. 1352 ఫస్లీనుండి మూడుసంవత్సరములవరకు ఉండే కవుళ్లను రాష్ట్ర ప్రభుత్వపు రెవిన్యూశాఖవారిస్తారు. ఆ భూములకు న్యాయమైన శిస్తు వెల్లించవలెను. ఆహారపదార్థములనే పండించవలెను. కవుళ్ళకు దరఖాస్తులను స్థానిక రెవిన్యూ అధికారులకు పంపుకొనవలెను.

# యుద్ధవ్యయముల గూర్చి చర్చ

## ఇండియా ఆర్థికమంత్రి లండను ప్రయాణము

ఢిల్లీ, జూలై 11:—

యుద్ధవ్యయముల విషయములో జరిగిన ఆర్థిక ఒడంబడికసమలు జరుపుటలో కలిగిన కొన్ని సమస్యలనుగురించి బ్రిటను దొరతనమువారితో చర్చించుటకు రాజప్రతినిధి కార్యసంఘంలో ఆర్థికసభ్యుడుగావున్న సర్ జేక్మీ రయిసుమనుగారు ఇంగ్లాండు వెళ్లారు. వీరు యింగ్లాండులో మూడువారాల కంటే హెచ్చుగావుండరు.

# కీ॥శే జయంతి లక్ష్మీదేవిగారు

రాజమహేంద్రవరము, జూలై 12:—

స్థానికగవర్నమెంటు ప్రెయివింసుకాలేజి ప్రిన్సిపాలుగారగు శ్రీ జయంతి సత్యనారాయణమూర్తిగారి ధర్మపత్నియగు శ్రీమతి జయంతి లక్ష్మీదేవిగారు 10 వ తేది రాత్రి వారి భర్తగారింటివద్ద టయిఫాయిడుజ్వరమువలన చనిపోయిరని తెల్పుట కెంతయు విచారించుచున్నాను. చనిపోయినప్పటికి యీమెకు 44 సంవత్సరముల వయస్సు. భర్తను, ముగ్గురు కుమారులను, ఒక కొమార్తెను దుఃఖసముద్రమున మునిచి పోయిరి. (స్వ. వి.)


మహాసూర్యావర్తి
పైత్యరోగాలకు మంచిది
తు॥ 1-కి రు. 5.
ఆర్ష రసాయనశాల, ముక్త్యాల.

డా॥ శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి
బెజవాడ (లేక) రాజమండ్రి
వారి ఔషధములను, గ్రంథములను, అనుభూత ఔషధములను, లోకప్రసిద్ధములు. కావలసినవారు వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును. మరియు వారి స్టాకిస్టుల అందరిదగ్గర కూడ లభింపగలవు.

ఘనసార చందిని
శరీరరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరరోగములను స్త్రీల కనుమవ్యాధులను ఖండించును. సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం. అనుపానమునకు చందిని ఆత్రుసీసా రు 0-8-0
పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. 8.

యూరపుదేశపు శాస్త్రజ్ఞుల గొప్ప పరిశోధన
వి. యం. ఆపరేటస్
పది క్షణములలో ఉక్కువంటి సత్తువ చేకూరును. యీ వి. యం. ఆపరేటస్‌ను ధరించినచో రక్తనాళములు పది క్షణములలో చక్కబడును. కొలది రోజులలోనే బలము చేకూర్చును. యూరపులో వేలకొలది జనులు తమ జవసత్తువలను తిరిగి పొంది, జీవితమును ఆనందముగ గడుపుచుండిరి. అపాయకరమైన ఔషధములను సేవించి యింకను నిస్సత్తువచే బాధపడుచుండిన యీ వి. యం. ఆపరేటస్‌ను తుదిసారి వాడిచూడుడు. ప్రశస్తమైన, యూరపులో చేయబడిన ఆపరేటస్ రు. 9/- (10 సం॥ములు గ్యారంటీ) రెండవ రకము రు. 6/-(పోస్టేజి అదనము). ఉత్తర ప్రత్యుత్తరము లన్నియు రహస్యముగా నుంచబడును.
UNIVERSAL TRADING AGENCY (A. P. M.) AMRITSAR.

మూడవ డిఫెన్సు ఋణము
1951-1954
3%
జూలైరితేదీనుంచి దారకును

ఋణము సరికిసరిగా జారీ చేయబడును. ఆర్థ సంవత్సరమునకు పూర్తిగా చేరవలసిన వడ్డీని 1942-వ సంవత్సరం సెప్టెంబరు 15-వ తేదికి చెల్లించబడును. సుమారుగా ఆ సమయమువరకు చేరిన వడ్డీని పొందుటకై జూలై 8-వ తేది-11-వ తేది నడుమ- రూ. 100-10-8 ధరయైయుండును. అటు పిమ్మట వారమునకు 8 దంబిడీల చొప్పున మరల తెలియపరచువరకు చెల అధికమగుచుండును.

బొంబాయి, కలకత్తా, ఢిల్లీ, మదరాసులందుగల రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా ఆఫీసులయందును ఇతరస్థలములయందును ఇంపీరియల్ బ్యాంకు ఆఫ్ ఇండియా బ్రాంచీలయందును గవర్నమెంటు ఖజానాలయందును ధరఖాస్తు ఫారములు లభించును.


Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, 7, Thambu Chetty Street Madras.